
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
శుక్రవారం 3 మే 2024





జగన్ రాక్షస పాలన వద్దంటూ ముఖాలకు మాస్కులు ధరించి నిరసన తెలుపుతున్న దృశ్యం



సీఎం అయ్యాక రెండుసార్లు శంకుస్థాపన చేశావే.. స్టీల్ ఫ్యాక్టరీ కట్టావా..? అని జగన్‌ను చంద్రబాబు ప్రశ్నించారు. 'టీడీపీ పాలనలోనే ఒంటిమిట్ట దేవాలయాన్ని అభివృద్ధి చేశాం. రిమ్స్‌ను అంతర్జాతీయ వైద్యశాలగా మారుస్తాం. తిరుమల తొలిగడప దేవుని కడప లక్ష్మివెంకటేశ్వరాలయ అభివృద్ధి చేస్తాం. దేవుని కడప చెరువును ట్యాంక్‌బండ్ తరహా అభివృద్ధి చేస్తాం. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఇస్తాం. ఇల్లు లేని పేదలకు ఇళ్లు కట్టిస్తాం.. బుగ్గవంకలో ఆక్రమణలు తొలగించి సుందరీకరణ పనులు పూర్తి చేస్తాం' అంటూ చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు.



రెండుసార్లు శంకుస్థాపన చేశావే
స్టీల్ ఫ్యాక్టరీ ఏదీ..?



చంద్రబాబునాయుడుకు రూ.5లక్షల విరాళం చెక్కును అందిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధనరెడ్డి







- భూపేష్‌రెడ్డి బుల్లెట్ లాంటోడు
- కడప రెడ్డమ్మను గెలిపిస్తే.. అదుపులో శాంతిభద్రతలు
- వంద రోజుల్లో గంజాయి ముఠా ఆట కట్టిస్తాం
- రౌడీయిజాన్ని అణచివేస్తాం
- కడపను ముగ్గురు మారీచులు నాశనం చేశారు
- అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు టిడ్కో ఇళ్లు
- ప్రతి ఒక్కరికీ ఇళ్లు కట్టిస్తాం
- హజ్‌హౌస్ పూర్తి చేస్తాం
- రిమ్స్‌ను అంతర్జాతీయ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం
- కడప ప్రజాగళంలో చంద్రబాబునాయుడు



చంద్రబాబు బహిరంగ సభతో జనసంద్రంగా మారిన సెవెన్‌రోడ్స్

(కడప-ఆంధ్రజ్యోతి): కడప జిల్లాలో స్టీలు ఫ్యాక్టరీ నిర్మాణానికి తాను భూమిపూజ చేస్తే.. జగన్ సీఎం అయిన తరువాత రెండుసార్లు శంకుస్థాపన చేశారే తప్ప ఎలాంటి నిర్మాణం సాగలేదు. కడప జిల్లాకు జగన్ చేసిందేమైనా ఉందా అంటూ టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. గురువారం రాత్రి ఏడురోడ్ల కూడలిలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ వివేకానందరెడ్డిని చంపేసి ఎన్నో నాటకాలాడి ఎదురు దాడి చేసి చివరికి నారాసుర రక్తచరిత్ర అంటూ సాక్షిలో రాశారు. ఇప్పుడు నేను అడుగుతున్నా హూకిల్డ్ బాబాయ్, బాబాయిని చంపిందెవరు, అవినాశ్ రెడ్డి హంతకుడని సీబీఐ సాక్ష్యాధారాలతో సహా నిరూపించింది. కుక్క తోకాడిస్తుందా, లేదంటే తోక కుక్కను ఆడిస్తుందా అన్నట్లు అవినాశ్‌రెడ్డి అరెస్టు కాకుండా చూశారు. అంతఃపుర రహస్యాలు ఏంటి అని ప్రశ్నించారు. భూపేష్‌రెడ్డి బుల్లెట్‌లాంటోడు. మంచి వ్యక్తి. ఇలాంటోన్ని ఎంపీగా ఎన్నుకుంటే న్యాయం జరుగుతుంది. అవినాశ్‌రెడ్డి గొడ్డలిని వెంట బెట్టుకుని వస్తాడు. హత్యా రాజకీయాలు చేస్తాడు. పాముకు పాలు పోస్తే కాటేసినట్లు దుర్మార్గులకు ఓటు వేయకూడదు. భూపేశ్ రెడ్డిని గెలిపించాలి. మొదట అసెంబ్లీకి ఇవ్వాలనుకున్నాం, కొన్ని కారణాల వల్ల జమ్మలమడుగు బీజేపీకి కేటాయించడంతో ఎంపీగా మీరందరూ భూపేష్‌రెడ్డిని గెలిపించాలి.

కడప రెడ్డెమ్మను గెలిపిస్తే..

కడపలో శాంతిభద్రతలు బాగుండాలన్నా... రాజకీయ రౌడీల తోక కట్ చేయాలన్నా.. కడప రెడ్డెమ్మ ఆలియాస్ మాధవీరెడ్డిని గెలిపించాలని చంద్రబాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గంజాయి ముఠాల ఆట కట్టిస్తాం, రాయలసీమలో రౌడీయిజాన్ని ఫ్యాక్షనిజాన్ని అంతమొందించాం.. కడపలో ఉన్న రాజకీయ రౌడీయజాన్ని కూడా అంతమొందిస్తాం.. ఒక వ్యక్తిని నమ్మి ఓట్లు వేస్తే అతను అహంకారంతో సైకోగా మారి విధ్వంసానికి పాల్పడుతన్నారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపను ఎమ్మెల్యే అంజద్‌బాషా, మేయరు సురేష్‌బాబు, ఎమ్మెల్యే రవీంద్రనాధరెడ్డిలు మారీచుల్లాగా నాశనం చేశారు. ప్రభుత్వ భూములను సర్వనాశనం చేశారు. ముగ్గురూ వారి కోసం ఆలోచించారు తప్ప మీకోసం ఆలోచించరు. ల్యాండ్, శ్యాండ్ పర్సంటేజీలతో డిప్యూటీ సీఎం ఓ షాడో మంత్రి. ప్రభుత్వ భూముల్లో వెంచర్లు వేయడం, కొండను అన కొండల్లా మింగేశారు. ప్రభుత్వ భూములను, దర్గా భూములను, వక్ఫ్ భూములను కొట్టేశారు. డిప్యూటీ సీఎం ఉన్నా ఉపయోగంలేదు. టీడీపీ హయాంలో హజ్ హౌస్ 90 శాతం పూర్తయింది. ఐదేళ్లలో పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయలేదు. మళ్లీ మనం వచ్చిన వెంటనే హజ్‌హౌస్ పూర్తి చేస్తాం, కడప నుంచి నేరుగా హజ్‌యాత్రకు ఫ్లయిట్ నడుపుతాం. లక్ష రూపాయలు ఆర్థికసాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

కడపలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం. రోడ్లు చిన్నగా ఉన్నాయని డ్రైనేజీ వేయలేమని చెప్పడం ప్రభుత్వ చేతగాని తనమన్నారు. కడప ఎయిర్‌పోర్టులో నైట్‌ల్యాండింగ్ నా హయాంలోనే మొదల పెట్టాం, కడపలో విలువైన భూమి ఉంది.. పరిశ్రమల స్థాపనకు అవసరమైన వనరులున్నాయి. దుర్మార్గులు ఉంటే పరిశ్రమలు రావు. పరిశ్రమలు పారిపోతాయి. అమర్‌రాజ పరిశ్రమ తిరుపతి నుంచి తెలంగాణకు పారిపోయింది. ఎన్నో ఏళ్లుగా ఉన్న ఆస్తులను బలవంతంగా బెదిరించి గొంతు మీద కత్తి పెట్టి రాయించుకుంటున్నారు. కడపలో పరిశ్రమలు కావాలంటే అభయం ఉండాలి. టీడీపీ ఉంటే పరిశ్రమల స్థాపనకు ముందుకు వస్తారు.

అపూర్వ స్వాగతం

రాయచోటి పర్యటన ముగించుకుని చంద్రబాబు కడప ఎయిర్‌పోర్టుకు సాయంత్రం 6.40 నిమిషాలకు చేరుకున్నారు. అక్కడ స్థానిక నేతలతో సమావేశమయ్యారు. జిల్లా రాజకీయ పరిస్థితులపై ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఇక ఎయిర్‌పోర్టు నుంచి ఇర్కాన్‌సర్కిల్, అలంఖాన్‌పల్లె మీదుగా బిల్టప్, ఐటిఐ, సంధ్య, కోటిరెడ్డిసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ నుంచి సెవెన్‌రోడ్స్‌లోని బహిరంగసభ వద్దకు చేరుకున్నారు. చంద్రబాబు రోడ్‌షోకు అపూర్వ స్వాగతం పలికారు. ఇక దారి పొడవునా శ్రేణులు స్వాగతం పలికారు. వినూత్నరీతిలో ప్లకార్డులు పట్టుకుని స్వాగతం పలికారు. రాక్షస పరిపాలన మాకొద్దంటూ పిశాచిల వేషధారణతో ఫ్లెక్సీలు పట్టుకున్నారు. రాక్షసపాలన మాకొద్దు, చంద్రన్న పాలన ముద్దు అంటూ ఫ్లెక్సీలు చూపించారు. కాగా విమానాశ్రయంలో చంద్రబాబునాయుడును బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ కలిశారు.

వైసీపీ పతనం తథ్యం..



రానున్న ఎన్నికల్లో వైసీపీ పతనం తథ్యమని టీడీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి సి.భూపేష్‌రెడ్డి అన్నారు. విజన్ లేని వైసీపీ నాయకులు ఇవాళ అధికారం వెలగబెడుతున్నారని, దీంతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన దుస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికే రాష్ట్రం అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతుందని, ఆ ఊబి నుంచి తిరిగి రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలిగే సత్తా గల నాయకుడు చంద్రబాబు నాయుడే అన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చివేసి తన అరాచక పాలనకు నాంది పలికిందన్నారు. నాటి నుంచి నేటి వరకూ రాష్ట్రంలో అభివృద్ధి అంటూ లేకపోగా గూండాగిరి, రౌడీయిజం, ఆరాచకాలకు అడ్డాగా మారిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే చంద్రబుబు ముఖ్యమంత్రి కాగలిగినపుడే సాధ్యమన్నారు.

విజన్ గల బిగ్‌బాస్ చంద్రబాబు



ఓ వైపు అభివృద్ధి...మరో వైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగే ఏకైన నాయకుడు విజన్ గల బిగ్‌బాస్ టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడే అని కడప తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆర్.మాధవిరెడ్డి అన్నారు. గత 2014లో టీడీపీ అధికారంలో ఉన్నపుడు కడప అభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారన్నారు. ముఖ్యంగా బుగ్గవంక ఆధునీకరణ, బ్రిడ్జిల నిర్మాణం, టిడ్కో ఇళ్ళు నిర్మించినప్పటికీ వాటిని లబ్ధిదారులకు నేటికీ ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం మోకాలడ్డువేస్తున్న తీరు దారుణమన్నారు. త్వరలో అధికారంలోకి రాగానే వాటిని లబ్ధిదారులకిచ్చి కొత్తగా మరిన్ని ఇళ్ల నిర్మాణాన్ని చేపడతామన్నారు. ఇవాళ కడపను వైసీపీ నాయకులు గంజాయికి అడ్డాగా చేశారన్నారు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మార్చారన్నారు. కడపలో నీటి సమస్య తాండవిస్తున్నా వైసీపీ నేతలు మాకెందుకన్నట్లుగా వున్నారన్నారు. జేబులు నింపుకోవడమే తప్ప ప్రజా సమస్యలను పట్టించుకునే నాధుడే లేరన్నారు. అరాచకాలు, గూండాగిరి ఆస్తులు పెంచుకోవడమే పనిగా డిప్యూటీ సీఎం వున్నారని ఆరోపిచారు.

ఓటుతో తరిమికొట్టండి



ఈనెల 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అరాచక, అవినీతి పాలనను తరిమి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులురెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా అధికార మదంతో డిప్యూటీ సీఎం అంజాద్‌భాష, అతని అనుచరులు కడపలోని కొండలు, గుట్టలు, వాగులు, వంకలు, ప్రభుత్వ స్థలాలు కబ్జాచేసి కోట్లాది రూపాయలు దండుకున్నారని నిప్పులు చెరిగారు. డబ్బు పొగరుతో ఏమైనా చేయగలమనే పంథాలో విర్రవీగుతున్నారని, త్వరలో ఆ పొగరుకాస్త దిగిపోయే సమయం ఆసన్నమైందన్నారు. ప్రజలు కూడా వీరి అరాచకాలకు అంతం పలికేందుకు సిద్ధంగా వున్నారన్నారు.





వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపుదాం

- అభివృద్ధి నిరోధకుడు జగన్
- సంక్షేమం పేరుతో మభ్యపెడుతున్నాడు
- పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

జమ్మలమడుగు/పెద్దముడియం, ఎర్రగుంట్ల, మే 2: రాష్ట్ర ప్రజలను సంక్షేమం పేరుతో మభ్య పెడతూ.. అభివృద్ధిని పూర్తిగా విస్మరించిన జగన్ ప్రభుతాన్ని సాగనంపాలని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పిలుపు నిచ్చారు. గురువారం జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. పెద్దముడి యం, జమ్మలమడుగు, ఎర్రగుంట్లలో ఏపీ న్యాయ్ యాత్ర రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిలా మాట్లాడుతూ ఆర్టీపీపీలో కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేస్తానని తొలుత జగన్ హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. దేవుని అపాయింట్‌మెంట్ అయినా దొరుకుతుంది, కానీ జగన్ అపాయింట్‌మెంట్ మాత్రం ఎవరికీ దొరకడం లేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్‌ను శంకుస్థాపనలకే పరిమితం చేశారని.. పూర్తయి వుంటే 25వేల మందికి ఉద్యోగాలు వచ్చేవన్నారు. లక్షల మందికి ఉపాధి దొరికేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం విభజన హామీల్లో ఉందని, దీని నిర్మాణం కోసం కృషి చేయలేదన్నారు. ప్రత్యేక హోదా వచ్చివుంటే రాష్ట్రంలో వేలాది ఉద్యోగాలు వచ్చేవన్నారు. కడప రాజకీయాలపై దేశం మొత్తం చూస్తోందని.. తనను గెలిపిస్తే ప్రత్యేక హోదా తెస్తానని ఆమె పేర్కొన్నారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లవుతున్నా ఇప్పటికీ న్యాయం జరగలేదని, నిందితులని మళ్లీ చట్టసభలకు పంపే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో జమ్మలమడుగు కాంగ్రెస్‌పార్టీ అసెంబ్లీ అభ్యర్థి పాముల బ్రహ్మనందరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పింఛన్ల కోసం..

- మండుటెండలో వృద్ధుల అగచాట్లు
- అధికారుల దోబూచులాట
- బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అవస్థలు

కడప (ఎన్టీఆర్ సర్కిల్), మే 2: వృద్ధులు పింఛన్ కోసం పడుతున్న పాట్లు అన్నీ ఇన్నీ కావు. గత రెండు నెలలుగా వైసీపీ ప్రభుత్వం పింఛన్‌దారులకు చుక్కలు చూపిస్తోంది. వలంటీర్ వ్యవస్థపై ఈసీ కొరడా ఝుళిపిండంతో వృద్ధులకు కష్టాలు మొదలయ్యాయి. జిల్లా వ్యాప్తంగా ఒక పక్క ఎండలు మండుతున్నాయి. 45 డిగ్రీల సెల్సీయస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అడుగు బయట పెట్టాలంటే జనం బెంబేలెత్తుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పింఛన్ల డబ్బులు బ్యాంకుల్లో అధికారులు జమ చేశామని చెప్పడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎండను సైతం లెక్క చేయకుండా వృద్ధులు, వికలాంగులు బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. కానీ పింఛనుదారులు బ్యాంకులకు వెళితే సరైన సమాధానం లేదు. మీ ఖాతాలో జమ కాలేదు అంటూ బ్యాంకు అధికారులు చెబుతుండడంతో విస్తుపోవడం పింఛనుదారుల వంతైంది.



ఖాతాలో డబ్బులు పడలేదు



పింఛను సొమ్ము బ్యాంకుఖాతాలో జమ చేశామని చెబుతున్నారు. ఇక్కడికి వస్తే మా ఖాతాలో డబ్బు పడలేదు. ఎవరిని అడగాలో అర్థం కాని పరిస్థితి. గతంలో మాదిరి ఇంటి వద్దకే వచ్చి పింఛను ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. - పింఛను బాధితుడు, కడప

టీడీపీ మేనిఫెస్టోతో రాష్ట్ర సమగ్రాభివృద్ధి

● టీడీపీ కమలాపురం అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి



సీకేదిన్నె మండలం కమ్మవారిపల్లెలో టీడీపీలో చేరిన వారితో పుత్తా చైతన్యరెడ్డి తదితరులు

సీకేదిన్నె, మే 2: మహిళలకు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని కమలాపురం టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కమ్మవారిపల్లి గ్రామంలో వైసీపీ నుండి కమ్మవారిపల్లి గ్రామానికి చెందిన గజ్జెల క్రిష్టారెడ్డి, పోతు మల్లికార్జునరెడ్డి, గజ్జెల రమణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, నారుబోయిన బాలక్రిష్ణ, సోమక్కగారి చెన్నకేశవరెడ్డి తదితరులు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని, వారిని చంద్రబాబునాయుడు అన్నివిధాలా తగిన గౌరవమిచ్చి ముందుకు నడిపిస్తున్నాడన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలోనూ మహిళలకు పెద్దపీత వేస్తారని, మహిళలు ఈవిషయాన్ని గమనించి తెలుగుదేశాన్ని ఆదరించాలన్నారు. అమ్మవొడి పథకం ఎంత మంది చదువుకున్నా వారందరికి అందే విధంగా చూస్తామన్నారు. రైతులకు తాగునీరు అందించేందుకు గాలేరు-నగరి, సృజలస్రవంతి, సర్వరాయసాగర్ పూర్తి చేసి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని రేడ్డు క్రిష్టాపురం, నరసరామయ్యగారిపల్లి, రాయల పంతులపల్లి, తదితర గ్రామాల్లో పుత్తా నరసింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి సూపర్-6 పథకాలు వివరించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్రిష్టారెడ్డి, డాక్టర్ క్రిష్ణకిశోర్‌రెడ్డి, మోహన్‌బాబు, డి.వి.సుబ్బారెడ్డి, మల్లికార్జునరెడ్డి, బాలిరెడ్డి, ఓబుళరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యం

పెండ్లిమర్రి, మే 2: టీడీపీతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి సోదరుడు పుత్తా రామచంద్రారెడ్డి, సతీమణి సరళమ్మ, కోడలు శ్రీచైతన్య, పుత్తా లక్ష్మీరెడ్డి సతీమణి హరిత, చెల్లెలు శ్వేత పేర్కొన్నారు. గురువారం మండలంలోని వెల్లటూరు పంచాయతీలోని రెడ్డిపల్లె, సవాస్కాన్‌పల్లె, వెల్లటూరు, దళితవాడలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే అందించే సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. సంక్షేమ పథకాల మినీ మేనిఫెస్టోను తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించే వ్యక్తులకు ఓటెయ్యాలన్నారు. వ్యవసాయ పనిముట్లు, డ్రిప్ పరికరాలు, బీమా సౌకర్యం టీడీపీతోనే సాధ్యమన్నారు. రైతులకు, మహిళలకు, పింఛనర్లకు, నిరుద్యోగులకు అందించే సంక్షేమ పథకాలను వివరించారు. కడప ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, టీడీపీ నాయకులు అంజలి, నాగమల్లారెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పరమేష్, ప్రతాప్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, ఎరికల్‌రెడ్డి, సింగపూర్ రాజారెడ్డి, అన్నమయ్య, ఆరవేటి చంద్రారెడ్డి, చెంద్రాయుడు, గోవిందరెడ్డి, చీమలపెంట సర్పంచు ప్రతాప్‌రెడ్డి, రఘు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమం

వల్లూరు, మే 2 : టీడీపీ హయాంలో అభివృద్ధి, సంక్షేమానికే పెద్దపీట వేస్తారని కమలాపురం టీడీపీ అభ్యర్థి క్రిష్ణచైతన్య సోదరుడు సాయి నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని అంబవరం గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి రాగానే మొట్టమొదటగా అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యతకల్పిస్తామన్నారు. ఈ విషయం ఇప్పటికే తమ పార్టీ అధినేత చంద్రబాబు ప్రకటించారన్నారు. ఈ మేరకు పార్టీ అధినేత అన్ని ప్రణాళికలు రపొందించారన్నారు. తన పెదనాన్న పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు వల్లూరు మండలంలో గురువారం టీడీపీ సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని మళ్లీ అమలు చేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేశ్ యువగళం పేరిట యువకులకు, విద్యతో పాటు ఉద్యోగాలు అందిచేందుకు ముందుచూపుతో ఉన్నారన్నారు. టీడీపీ రాగానే లోకేశ్ ఆధ్వర్యంలో యువతకు పెద్దపీట వేస్తారన్నారు.ఈ ప్రభుత్వం కేవలం తమ స్వలాభం కోసమే పనిచేస్తోందన్నారు రైతుల కోసం నాణ్యమైన విద్యుత్‌తో పాటు వారికి గతంలో మాదిరిగా సబ్సిడీతో కూడిన డ్రిప్ పరికాలను అందిస్తాన్నారు. కార్పొరేషన్లు స్థాపించి వారి అభివృద్ధికి పనిముట్లను కూడా అందిస్తామన్నారు. కావు న సైకిలు గుర్తుకు ఓటు వేస్తేనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందన్నారు. 13న బ్యాలెట్‌లో మొదటి పేరు టీడీపీ సైకిలు గుర్తుకే ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సా యి నరసింహారెడ్డి కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రడ్డి, నల్లపురెడ్డిపల్లె రామసుబ్బారెడ్డి, చంద్రారెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, శివారెడ్డి, మాజీ సర్పంచ్ తిమ్మారెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వెంకటరమణ, అమర్‌నాథరెడ్డి, మునీంద్ర, రామచంద్ర, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని గెలిపిస్తే ఇంటి ముంగిటికే పథకాలు

చెన్నూరు, మే 2 : వచ్చే ఎన్నికల్లో టీడీపీని గెలిపిస్తే పథకాలు ఇంటి ముంగిటికే వస్తాయని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముండ్ల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓబులంపల్లెలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి సూపర్‌సిక్స్ పథకాలు, 25 లక్షల ఆరోగ్య బీమా, అధికారంలోకి రాగానే రూ.4వేలు పెన్షన్, వలంటీర్లకు 10వేలు వేతనంలాంటి సంక్షేమ పథకాలు వివరించారు. అలాగే మైనార్టీలకు టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఎన్‌డీఏ కూటమి చెప్పిన మేనిఫెస్టోతో అందరికీ మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ, బీసీలకు చంద్రబాబు పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు అందాయని, వైసీపీ రాగానే వాటిని కోత పెట్టారన్నారన్నారు.







పెండ్లిమర్రి: పుత్తా కుటుంబీకులకు స్వాగతం పలుకుతున్న జనం.. వల్లూరు: సూపర్‌సిక్స్ పథకాలను వివరిస్తున్న సాయి నరసింహారెడ్డి... చెన్నూరు ఓబులంపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాసులరెడ్డి

షర్మిలమ్మను విమర్శించడం తగదు

● కాంగ్రెస్ నగర అధ్యక్షుడు విష్ణుప్రీతం రెడ్డి

కడప(కలెక్టరేట్), మే 2: పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డిని విమర్శించడం తగదని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై. విష్ణుప్రీతం రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయి తన తండ్రి ఆశయాలు నెరవేర్చేందుకు కాంగ్రెస్‌కు జీవం పోస్తోందన్నారు. ఆమె రాకతో వెసీపీలో ప్రకంపలను మొదలయ్యాయన్నారు. ఇలాంటి సమయంలో ఏళ్ల తరబడి పార్టీకి సేవలు చేసిన నాయకులు టిక్కెట్లు ఇవ్వలేదనే సాకుతో బురద జల్లడం సరైంది కాదన్నారు. కడప అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు గెలుపు ఖాయమని, ప్రజలందరూ కాంగ్రెస్ వెంటే ఉన్నారని ఆఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సలావుద్దీన్, నాసీర్ అలీఖాన్,నాసీర్

మార్గదర్శకుడు దాచూరి: లక్ష్మీరాజా



నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కడప (ఎర్రముక్కపల్లె), మే 2 : ఉపాధ్యాయ ఉద్యమానకి మార్గదర్శకుడు దాచూరి అని యూటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి లక్ష్మీరాజా పేర్కొన్నారు. గురువారం కడప నగరం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో దాచూరి రామిరెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించార. అనంతరం మాట్లాడుతూ దాచూరి తన జీవితాన్ని యూటీఎఫ్ ఉద్యమానికి అంకితం చేశారన్నారు. యూటీఎఫ్ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఉపాధ్యాయులు ప్రస్తుతం అనుభవిస్తున్న అనేక రాయితీలు సాధించడంలో ఆయన ముందుభాగాన ఉన్నారన్నారు. ఆయన నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి అజాజ్ అహ్మద్, శివశంకర్‌బాబు, శ్రీనివాసరెడ్డి, శివశంక్, అబ్దుల్‌గని పాల్గొన్నారు.

'దివ్యాంగుల పక్షపాతి చంద్రబాబు'



సదస్సులో మాట్లాడుతున్న గోవర్ధన్‌రెడ్డి

కడప (మారుతీనగర్), మే 2: టీడీపీ అదినేత నారా చంద్రబాబు దివ్యాంగుల పక్షపాతి అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్. గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగుల పెన్షన్‌ను 6 వేలకు పెంచిన నేపథ్యంలో దివ్యాంగులంతా టీడీపీకి వెన్నుదన్నుగా నిలవాలన్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో రాజకీయ సదస్సు నిర్వహించారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు చిన్నసుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మానుకింది వెంకటేష్, అదికార ప్రతినిధి మాతయ్యబాబు పాల్గొన్నారు.

నోటుకు ఓటును అమ్ముకోవద్దు - రాష్ట్ర భవిష్యత్తును పాడుచేయవద్దు



జైభారత్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కడప (మారుతీనగర్), మే 2: వచ్చే ఎన్నికల్లో ఓటుకు నోటు అమ్ముకోకుండా ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జై భారత్ జాతీయ నాయకులు వంశి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి గురువయ్య పిలుపునిచ్చారు. గురువారం జైభారత్ ఆధ్వర్యంలో స్థానిక యర్రముక్కపల్లె సర్కిల్ నుంచి సంధ్యా సర్కిల్ మీదుగా కోటి రెడ్డి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతిపిత గాంధీ, రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, సోషలిస్టు నాయకులు రామ్‌మనోహర్ లోహియా కలలు గన్న దేశం నిలవాలంటే ఓటర్లు నీతినిజాయితీ కలిగి ప్రజలకు సేవచేసేవారినే ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. జైభారత్, జయహో నాయకులు అమీన్‌పీరా, సయ్యద్ ఖాదిర్, జయచంద్ర, మహిళానాయకురాలు సువర్ణ, మాధవి, సాయి గురుదేవ్, జాషువా, సూర్య పాల్గొన్నారు.

వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి: కమిషనర్

కడప (ఎర్రముక్కపల్లె), మే 2 : కడపనగర పాలక సంస్థ పరిధిలో గల పోలింగ్ స్టేషన్ సమీపంలో జరగుతున్న పనులు వారం రోజుల్లో పూర్తి చేయాలని. కమిషనరు ప్రవీణ్ చంద్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. గురువారం కడప నగరంలో పలు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ప్రధానంగా అభివృద్ధిలో భాగంగా జరిగే పనులను ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. గురుకుల్ విద్యాపీఠ్ సమీపంలో గల స్ట్రాంబ్‌వాటర్ వర్క్‌పనులను పరిశీలించి డ్రైన్ రోడ్లు మధ్య గ్యాప్ ఫిల్ చేయాలని సూచించారు. అలాగే పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుడా పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే ఆర్టీసీ గ్యారేజీ వద్ద జరుగుతున్న కాలవ పనులు, సైడ్‌వాల్స్ ల్యాబ్ పనులు పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలనిఅన్నారు. మురళీథియేటరు జంక్షన్ నుండి కోటిరెడ్డిసర్కిల్ జంక్షన్ వరకు డ్రైన్ ఏర్పాటు పనులను ప్రారంభించాలని ఆదేశించారు. అనంతరం ఎర్రముక్కపల్లె, ఓల్డ్‌బస్టాండు ఎస్‌బీఐ సమీపంలోని పనులు పరిశీలించారు.

వైసీపీని గద్దెదించుతాం: ఎమ్మార్పీఎస్

కడప (మారుతీనగర్), మే 2: మాదిగలను విస్మరించిన వైసీపీని రానున్న ఎన్నికల్లో గద్దెదించుతామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుంగ సంజయ్‌మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌మాదిగ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్త జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం కడప ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత తెలుగుదేశం పాలనలో మాదిగలకు కల్పించిన హక్కులతో పాటు 27 దళిత సంక్షేమ పథకాలు, అంబేడ్కర్ విదేశీ విద్య, భూ కొనుగోలు పథకం, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు, మాదిగ, మాల, రెల్లి కార్పొరేషన్ నిధులను జగన్‌రెడ్డి మళ్లించి మాదిగలను సర్వనాశనం చేశారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాదిగల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. కావున వైసీపీని ఓడించేందుకు మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎ. బాబు, కార్యదర్శి ఓబులపతి, జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి వెంకట్, కార్యదర్శి మల్లికార్జున, అధికార ప్రతినిధి కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం వైసీపీ యూత్‌వింగ్‌కు శివ రాజీనామా



పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డిని కలిసిన శివ

చెన్నూరు, మే 2:వైసీపీ కమలాపురం నియోజకవర్గ యువజన విభాగానికి గోర్ల పుల్లయ్య గారి శివ గురువారం రాజీనామా చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసినా గుర్తింపు లేదని ఆయన పేర్కొన్నారు. చెన్నూరులో గు రువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ పవనాలు బాగా వీస్తున్నాయని, కమలాపురం నియోజకవర్గంలో టీడీపీ భ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి గెలుపు కోసం తనతో పాటు తన బంధువర్గం, అనుచర వర్గం గట్టిగా కృషి చేస్తామన్నారు. వైసీపీ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేసి నా అంతాబూడిదలో పోసిన పన్నీరుగా మారిందని, అందుకే తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.టీడీపీ అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డిని కలిశానన్నారు. మండలంలో టీడీపీకి 5వేల మెజార్టీ తేవడమే తన లక్ష్యమని, అందుకు ప్రణాళిక రచించుకున్నానన్నారు.

పుష్పగిరి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ విడుదల

వల్లూరు, మే 2 :పవిత్ర పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి కరపత్రాలు, పోస్టర్లను ఆలయ అనువంశిక ధర్మకర్త వెంకటసుబ్బారెడ్డితో పాటు ఆలయ ఈవో గురువారం దేవాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఆలయ అర్చకులు మాట్లాడుతూ ఈ నెల 5 నుండి 14 వరకు శ్రీకామాక్షి సమేత వైద్యనాథేశ్వర అలాగే కొండపైన లక్ష్మీచెన్నకేశవ వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, కావున భక్తులందరూ పాల్గొని దేవదేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆలయానికి చేరుకుని తమ కోర్కెలు స్వామి, అమ్మవార్లకు విన్నవించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఈ నెల 9వ తేదీన చందనోత్సవం, 10న అక్షయ తదియ రాత్రికి గరుడ వాహనం ఉంటాయని వారు వివరించారు. వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో భాగంగా పాల్గొన్న వారు పురావస్తుశాఖ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

వివేకాకు న్యాయం చేయాలంటే షర్మిలకు ఓటేయండి

● ప్రజల కోసం పనిచేసే వారిని గెలిపించండి ● వైఎస్ సునీత



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇప్పట్ల గ్రామంలో మాట్లాడుతున్న వైఎస్ సునీత

లింగాల, మే 2: 'వైఎస్ వివేకానందరెడ్డికి ఎంతటి అన్యాయం జరిగిందో మీకందరికి తెలుసు, ఆయనకు న్యాయం చేయాలంటే హస్తం గుర్తుకు ఓటేసి కడప ఎంపీగా పోటీచేస్తున్న షర్మిలను గెలిపించండి' అని వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ వైఎస్ సునీత పేర్కొన్నారు. గురువారం ఇప్పట్ల, పెద్దకుడాల, కామసముద్రం, అంకేవానిపల్లె, బోనాల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కడప పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న వైఎస్ షర్మిలను, పులివెందుల ఎమ్మెల్యేగా పోటీచేస్తున్న ధ్రువకుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అనంతరం వైఎస్ సునీత మాట్లాడుతూ వైఎస్ వివేకా, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మీకు కొత్త కాదన్నారు. వివేకానందరెడ్డి మీ ఇంటి మనిషిలా ఉండేవారన్నారు. ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని పూర్తి చేసేవారన్నారు. అటువంటి వ్యక్తి ఈరోజు మనమధ్య లేరన్నారు. ఆయనకు పదవి ఉన్నా లేకున్నా ఎప్పుడూ ప్రజల కోసం పని చేసిన మనిషి అన్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితిని ఓసారి ఆలోచించండి అన్నారు. మన ఎమ్మెల్యేను కలవాలంటే ఎంపీ ద్వారా పోవాలి, ఎంపీని కలవాలంటే తెల్లవారు జామున 5గంటలకే వెళ్లి క్యూలో నిలబడాలి, అయినా ఆ దర్శనం జరుగుతుందో లేదో తెలియదన్నారు. ఇటువంటటి పరిస్థితి మనకు అవసరమా అన్నారు. వైఎస్ వివేకానందరెడ్డిని దారుణంగా చంపేశారన్నారు. ఇది చూసి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహించేవారా అన్నారు. వారికిద్దరికి ఇష్టంలేని పని మనం చేయగలమా అన్నారు. వారిద్దరికి న్యాయం జరిపించాలంటే హస్తం గుర్తుకు ఓటేసి న్యాయం గెలిపించాలన్నారు. మన వివేకా సార్‌కి మనం న్యాయం చేసే రోజు వచ్చింది. అందరం ఏకమై హస్తం గుర్తుకు ఓటేసి వివేకా సార్ ఆత్మకు శాంతి చేకూర్చుదామని కోరారు. అది మన బాధ్యత అన్నారు. శివప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా విధులు నిర్వహించండి

● శిక్షణా కార్యక్రమంలో పీఓ, ఏపీఓలకు ఆర్‌ఓ వెంకటేశులు సూచన







పులివెందులలో పీఓ, ఏపీఓలకు శిక్షణ ఇస్తున్న ఆర్వో వెంకటేశులు.. కమలాపురం: శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్వో గణేశ్‌కుమార్... చెన్నూరులో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహిస్తున్న దృశ్యం

పులివెందుల రూరల్, మే 2: సాధారణ ఎన్నికల నేపథ్యంలో నియమింపబడ్డ పీఓ, ఏపీఓలు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని పులివెందుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశులు సూచించారు. శుక్రవారం ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌లకు స్థానిక మెయిన్ స్కూల్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన అనంతరం ఆర్ఓ వెంకటేశులు పరిశీలించారు. అక్కడి ట్రైనింగ్ అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ, విధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎన్నికల సామాగ్రి, ఈవీఎం, వీవీప్యాట్, పేపర్ సీల్, ఎలక్టోరల్ రోల్ తదితర వాటి గురించి క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. ఎన్నికల ముందు రోజు రాత్రి పోలింగ్ సిబ్బంది చేసుకోవాల్సిన ఏర్పాట్లను వివరించారు. పోలింగ్ ముందు రోజు, తర్వాత రోజు చేయాల్సిన విధివిధానాలపై మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, తహసీల్దార్లు, డీటీలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సజావుగా నిర్వహించాలి: ఆర్వో

కమలాపురం రూరల్, మే 2 :ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూడాలని ఆర్వో గణేశ్‌కుమార్ తె లిపారు. గురువారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సీఈవో ఏపీవోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల షెడ్యూలును విడుదల చేసిందని అందులోభాగంగా ఈ నెల 13న మనకు ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికల సమయంలో సీఈవో, ఏపీవోలదే ప్రధానపాత్ర ఉంటుందన్నారు. మీరు మీ పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు వేసే సమయంలో ఓటు వేసేవిధంగా చూసుక్వోఆలన్నారు. ఎన్నికల సమయంలో కొని ్న చోట్ల చిన్న చిన్న ఇబ్బందులు జరగవచ్చని అలాంటి సమయంలో పోలీసుల సహకారంతో తగుజాగ్రత్తలు తసీఉకోవాలన్నారు. మీ పోలింగ్ పరిధిలో అన్ని సౌకర్యాలు ఉండే విధంఆగా చసుకోవలసిన ఆబాధ్యత మీదేనన్నారు. చాలా మంది చదువు రాక ఇబ్బందులు పడుతుంటారని, వారికి తగు సూచనలు ఇచ్చి వారు ఓటు హక్కు వినియోగించు విధంగా చూడాలన్నరు. ఈవీయంల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ఈవీయంలు పనిచేయకపోతే వెంటనే మరో ఈవీయం కానీ, లేదా ధ్గరలో ఉన్న టెక్నకల్ సహాయంతో ఈవీయంలను సిద్దం చేసుకోవలన్నారు. ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా జరుగుతాయని ఏ చిన్న తప్పు జరిగినా మీదే బాధ్యతుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సుబ్రమణ్యం, ఎన్నికల డిప్యూటీ తహసీల్దరు నరేంద్ర, ఆర్ఐ అర్జున్, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

చెన్నూరు, మే 2 : నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సమస్యలు తలెత్తితే అందుకు కారకులపై చర్యలు తీసుకుంటామని సీఐ పార్థసారధి అన్నారు. ఈ మేరకు చెన్నూరు కొత్తరోడ్డు ప్రాంతంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాటాడుతూ జగరబోయే ఎన్నికలు అన్ని పార్టీలు కీలకం కాబట్టి ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగడం కానీ గొడవలకు దిగడం కానీ చేయవద్దని సూచించారు. ఓటు మనందరి హక్కు కాబట్టి దాన్ని స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. విలువైన ఓటును ప్రజాస్వామ్యంలో అభివృద్ధికి, మంచి నేతలను ఎన్నుకునేందుకు వినయోగించుకోవాలని కోరారు. ఎవరు ఎన్ని ప్రలోబాలు పెట్టినా వాటికి లొంగకుండా ఉండాలని సూచించారు. ఏఎస్ఐలు జాకీర్‌హుసేన్, ఆంజనేయులు, రామిరెడ్డి, వెంకటరాముడు, ఏవీ సుబ్బయ్య, శ్రీనివాసరాజు, షాహిద్‌ఖాన్, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

● సాయుధ బలగాలతో పోలీసు కవాతు



అలవలపాడులో పోలీసు కవాతు నిర్వహిస్తున్న సీఐ చాంద్‌బాషా

వేంపల్లె, మే 2: ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని వేంపల్లె సీఐ చాంద్‌బాష పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని అలవలపాడు గ్రామంలో సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. గొడవలు, అల్లర్లు సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఆర్ఎస్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే సమాచారం ఇవ్వండి

● ఎక్సైజ్ సెబ్ సూపరింటెండెంట్ గోపాల్

కడప(క్రైం), మే 2: జిల్లాలో ఎక్కడైనా బెల్ట్‌షాపులు, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సెబ్ సూపరింటెండెంట్ గోపాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సీహెచ్‌వీ మహేష్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మద్యంపై ఫిర్యాదులు చేసేందుకు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గొలుసు దుకాణాలు, అధిక ధరలకు మద్యం విక్రయించినా, దుకాణ సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా తక్షణమే కంట్రోల్ రూం 08562-244179కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని కోరారు.

బీఈడీ, ఎంఈడీ ఫలితాలు విడుదల

కడప(ఎడ్యుకేషన్), మే 2: వైవీయూ బీఈడీ, ఎంఈడీ మూడో సెమిస్టరు పరీక్ష ఫలితాలను వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ప్రొఫెసరు వైపీ వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎన్.ఈశ్వరరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన బీఈడీ మూడో సెమిస్టరు పరీక్షలకు 2322 మంది విద్యార్థులు హాజరు కాగా 1964 మంది (84,58శాతం) మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంఈడీ మూడో సెమిస్టరు పరీక్షలకు 64 మంది హాజరు కాగా 55 మంది (85.94 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గంగయ్య, టీడీసీ డీన్ పాల్గొన్నారు.

కడప మీదుగా ప్రత్యేక రైలు

కడప(ఎడ్యుకేషన్), మే 2: సికింద్రాబాద్-తిరుపతి మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలును ఈ నెల 11న నడపనున్నట్లు కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్ధన్ తెలిపారు. సికింద్రాబాదులో ఈ నెల 11న రాత్రి 10.05 గంటలకు రైలు బయల్దేరి కాచిగూడ, జడ్చర్ల, మహబూబ్‌నగర్, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి మీదుగా ఎర్రగుంట్లకు ఈ నెల 12న 6.10కు, కడపకు 6.45 గంటలకు, రాజంపేటకు 7.45కు చేరుకుని అక్కడ నుంచి తిరుపతికి ఉదయం 9.30 గంటలకు చేరుకోనుందన్నారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో ఈ నెల 13న రాత్రి 7.50కి తిరుపతిలో బయల్దేరి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, మిరియాలగూడ, నల్గొండ, పగడిపల్లె మీదుగా సికింద్రాబాద్ చేరుకోనుందన్నారు.

డిగ్రీ పరీక్షలు ఆకస్మిక తనిఖీ


డిగ్రీ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేస్తున్న వీసీ

కడప(ఎడ్యుకేషన్), మే 2: వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డిగ్రీ సెమిస్టరు పరీక్షలను వీసీ ప్రొఫెసరు చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్లు పరిశీలించారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసకునేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు చేశారు.

6న పురుషుల క్రికెట్ సెలక్షన్స్

కడప(స్పోర్ట్స్), మే 2: నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ఈ నెల 6న సోమవారం ఉదయం 7 గంటలకు సీనియర్స్ అండర్-23, అండర్ 19, పురుషుల క్రికెట్ ఎంపికలు (సెలక్షన్స్) జరుగనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ కార్యదర్శి అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకొని ఎంపికలకు హాజరుకావాలని కోరారు. కాగా ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తమతో పాటుగా ఆధార్‌కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, స్టడీ సర్టిఫికెట్, టెన్త్‌క్లాస్ మార్క్‌లిస్టు, పాన్ కార్డ్ ఒరిజినల్‌తో పాటుగా ఒక సెట్టు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు.


వడదెబ్బతో వ్యక్తి మృతి


మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు

దువ్వూరు(మైదుకూరు), మే 2: ప్రొద్దుటూరులోని ఓ ఆయిల్ మిల్లులో కూలి పనులు చేస్తూ వడదెబ్బతో అక్కడే కుప్పకూలి మృతి చెందిన సంఘటన దువ్వూరు మండలంలోని నేలటూరులో చోటు చేసుకుంది. మైల ఎసన్న (53) నిత్యం ఆయిల్ మిల్లులో కూలి పనులకు వెళ్తుండేవాడు. గురువారం మధ్యాహ్నం పనులు చేస్తూ ఉక్కపోతకు గురై కుప్పకూలిపోయి అక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

తనిఖీలు మరిచారు

● ఇష్టారాజ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులు
● ప్రదర్శించని ఫీజుల వివరాలు
● రెన్యువల్స్ ఉండవు, అర్హత ఉద్యోగులుండరు
● పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



పులివెందుల, మే 2: వైద్యో నారాయణో హరిః.. ప్రాణాపాయం నుంచి కాపాడేవాడు కాబట్టి వైద్యుడిని దేవుడితో సమానం అంటారు. ఇది ఒక ప్పటి మాట. ప్రస్తుతం వైద్యో వ్యాపారో హరిః అంటే సరిగ్గా ఉంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజమే అని.. పులివెందుల ఇందుకు తక్కువేం కాదని నిరూపిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఓపీ ఫీజు ఎంత, ఏ పరీక్షకు ఎంత ఫీజు, ఆపరేషన్లకు ఎంత డబ్బు తదితర వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. ఆసుపత్రులలో ప్రధాన సమస్యలపై వైద్య, ఆరోగ్యశాఖ దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆసుపత్రులలో తగిన సిబ్బంది అంటే ఎక్స్‌రే, స్కాన్, ల్యాబ్ టెక్నీషియన్లతో పాటు ఫార్మసిస్టు, నర్సింగ్ సిబ్బంది లేకపోయినా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారనే విమర్శలు లేకపోలేదు. రెండు గంటలకు ఒక సారి క్లీన్ చేసే స్వీపర్లు, ఆకర్షణీయమైన మంచాలు, ఫ్యాన్లు, కర్టన్లు, కుర్చీలు లాంటి క్లాస్ సౌకర్యాలు చూపిస్తూ ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఎక్స్‌రే, స్కానింగ్ లాంటి పరికరాలు ఏర్పాటు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. అలాంటివేమీ ఉండవనే ఆరోపణలు ఉన్నాయి. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ లాంటి సిబ్బంది సర్టిఫైడ్ వారై ఉండాలి. కానీ కొన్ని నర్సింగ్ కళాశాలల్లో చదివే విద్యార్థులను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అంతేకాకుండా చదువుతో పనిలేకుండా ఇష్టమొచ్చినట్లు నియమించుకొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంటే అర్హత కలిగిన వారు ఒకరుంటే, అనర్హులు తొమ్మిది మందిని ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా కొన్ని ఆసుపత్రులలో బిల్లులు అడిగితే పేపర్‌పై రాసిస్తున్నారని చికిత్స పొందిన వారు అంటున్నారు.

ఇటీవల చక్రాయపేటకు చెందిన ఓ వ్యక్తి నెలలు నిండిన తన భార్యను తీసుకొని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వచ్చారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేస్తాం.. ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. చెప్పిన తేదీకి ఆసుపత్రికి తీసుకురాగా మందుల కోసం రూ.4వేలు చెల్లించాలని సిబ్బంది ఆ వ్యక్తికి తెలిపారు. వెంటనే అతను ఆరోగ్యశ్రీ కింద ఉచితం కదా.. డబ్బులు ఎందుకు కట్టాలని ప్రశ్నించాడు. దీనికి చిర్రెత్తిన ఆ డాక్టర్ నాకు పని ఉంది అని వెళ్లిపోయారు. దాదాపు రెండు మూడు గంటలు అవుతున్నా రాకపోవడంతో ఫోన్ చేశారు. డబ్బులు చెల్లిస్తే ఆపరేషన్ చేస్తా లేకుంటే చేయనని ఫోన్ కట్ చేసినట్లు తెలిపారు. వెంటనే బాధితులు ఈ విషయాన్ని స్థానిక విలేకరుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఆరోగ్యశ్రీ సిబ్బందితో మాట్లాడారు. డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. వెంటనే ఆసుపత్రి వైద్యురాలికి ఫోన్ చేయగా.. నేను ఔట్ ఆఫ్ టౌన్ అని ఫోన్ పెట్టేశారు. బాధితులు చేసేది లేక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ గైనకాలజిస్టు అందుబాటులో లేకపోవడంతో మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి సంఘటనలు పులివెందులలో అనేకం జరుగుతుంటాయని ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు సిబ్బందే బహిరంగంగా చెబుతున్నారు.

తనిఖీలు ఉండవు

ప్రైవేటు ఆసుపత్రులపై తనిఖీలు జరగకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వైద్యశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రైవేటు ఆసుపత్రుల దందాలు మరింత ఎక్కువగా కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. అసలు ప్రైవేటు ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్లు ఉన్నాయా, ఉంటే రెన్యువల్స్ చేసుకుంటున్నారా అనేవి ఎవరు పట్టించుకోరని తెలిసింది. జిల్లా స్థాయిలో మేనేజ్ చేసే అధికారులు ఇక్కడి వైద్యశాఖలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం ఫలానా చోట అందుతుంది అక్కడకు వెళ్లండని కొందరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది చెబుతున్నారని రోగులు అంటున్నారు.

ఏ రోగానికి ఏ డాక్టర్ వైద్యం చేస్తాడో..?

పులివెందులలో ఏ రోగానికి ఏ డాక్టర్ వైద్యం చేస్తాడో తెలియని పరిస్థితి ప్రజల్లో నెలకొని ఉంది. ఏ రోగం వచ్చినా.. ఏ డాక్టర్ వద్దకెళ్లినా వైద్యం అందిస్తారని అంటున్నారు. కాగా ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు కలిసి ఓ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలని పలుమార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఎవరి చదువుకు తగ్గట్లు వారు వైద్యం అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అంటే చిన్నపిల్లల వైద్యుడు చిన్నపిల్లలకు మాత్రమే వైద్యం అందించేలా సమావేశంలో మాట్లాడుకున్నట్లు సమాచారం. అయితే ఇది కొందరికి నచ్చకపోవడంతో అసోసియేషన్ ఏర్పాటుకు ఎవరూ సుముఖంగా లేరని ఓ డాక్టర్ తెలిపారు.

మేమే చేయాల్సిన అవసరం లేదు

- నాగరాజు, డీఎంఅండ్‌హెచ్ఓ

ప్రైవేటు ఆసుపత్రుల రెన్యువల్స్ రిజిస్ట్రేషన్లకు సంబంధించి తనిఖీలు మేమే చేయాల్సిన అవసరం లేదు. డిప్యూటీ డీఎంహెచ్ఓలు ఉంటారు. వారే తనిఖీలు చేస్తారు.

ఎనిమిది మందిపై కిడ్నాప్ కేసు నమోదు

చాపాడు, మే 2: ప్రొద్దుటూరు పట్టణం, మండలంలోని ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయుడైన వేపరాల మహబూబ్‌బాష (బొలెరోబాష) టీడీపీ వర్గీయులు ఈనెల 2న గురువారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బొలెరో బాషను కిడ్నాప్ చేసినట్లు తెలిపారు. కిడ్నాప్ చేసినవారిలో చింపతి జాకీర్, లాల్ బాష, ఫకృద్దీన్, నాగదస్తగిరిరెడ్డి, నాసల్, హబీబుల్లా, జాకీర్ ఉన్నట్లు చెప్పారు. మైదుకూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ కూడా కిడ్నాప్‌చేసినవారిలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరంతా బొలెరో బాషను బలవంతంగా కారులో ఎక్కించుకుని దువ్వూరు మండలం నారాయణపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్ వద్దకు తీసుకునిపోయినట్లు ఆయన తెలిపారు. అక్కడ అతనికి టీడీపీ కండువా కప్పినట్లు తెలిపారు. తిరిగి బొలెరోబాషను మళ్లీ కారులో తీసుకుని వచ్చి ప్రొద్దుటూరులోని సుధాకర్‌యాదవ్ ఇంటిలో కొంతసేపు ఉంచి అక్కడి నుంచి ఖాదర్‌పల్లె గ్రామానికి తీసుకొచ్చి వదిలివెళ్లినట్లు ఆయన తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి


బద్వేలులో సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ

బద్వేలు, మే 2: జరగబోయే సార్వత్రిక ఎన్నికలలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ఠంగా విధులు నిర్వహించాలని, అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పోలీసు సిబ్బంది అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు ఓటర్లు మద్యం, డబ్బులతో ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి సమస్యలపై ముందస్తు సమాచారం సేకరించాలని సూచించారు. అలాగే ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా శాంతియుత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డీటీసీ డీఎస్పీ రవికుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజా ప్రభాకర్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వర్తించాలి

ఒంటిమిట్ట, మే 2: సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలోని నిర్వహించాలని ఎస్పీ సిద్దార్థ్‌కౌశల్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో కడప అసెంబ్లీ, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కఠినమైన, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ, ఎండీ షరీఫ్, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోటూరు చెరువులో బాలిక మృతదేహం

వల్లూరు, మే 2: మండల పరిధిలోని గోటూరు చెరువులో బాలిక మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారి వివరాల మేరకు.. గోటూరు చెరువులో 6 నుంచి 7 సంవత్సరాల మధ్య వయసు గల బాలిక మృతదేహం ఉన్నట్లు పశువుల కాపర్లు తెలిపారన్నారు. తాము సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి రిమ్స్‌కు తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీకి లబ్ధి చేకూరేలా ఆ నలుగురు ఐఏఎస్ అధికారులు

● ముసలివారికి ఇంటి వద్దే పింఛను అందేలా చూడాలి
● మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి


విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి

ఖాజీపేట, మే 2: రాష్ట్రంలో ఆ నలుగురు ఐఏఎస్ అధికారులు ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధి చేకూరేలా చేస్తూ ఉంటారని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఖాజీపేటలోని స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు బుద్ధిలేదన్నారు. ముసలివారు ఎలా బ్యాంకులకు వెళ్లి డబ్బులు తెచ్చుకుంటారని అందులో వేశారని ప్రశ్నించారు. బ్యాంకుల్లో ముసలివారిని చిన్నచూపు చూస్తున్నారన్నారు. సచివాలయాల్లో సిబ్బంది గోళ్లు గిల్లుకుంటూ ఉన్నారని, వారికి పనిచెప్పకుండా ముసలివారిని చిత్రహింసలకు గురిచేసి వైసీపీ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువాలని ఆ అధికారులు చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో సచివాలయాలు ఉన్నాయని, పింఛన్ అక్కడ ఇచ్చినా దగ్గరగా ఉండేదని, ఇలా చేయడం వలన ముసలివారు వడదెబ్బకు గురికాక తప్పదన్నారు. ముసలివారి పట్ల ప్రేమానురాగాలు చూపకుండా జగన్ మెప్పు పొందేందుకు పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు జవహర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, శశిభూషణ్‌ను వెంటనే ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని, అవినీతికి పాల్పడే అధికారులను జైలుకు పంపడం తథ్యమన్నారు. వైసీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి హంతకుడని అతనికి ఓటు వేయకుండా వైఎస్ షర్మిలకు వేస్తే ప్రత్యేక హోదా కోసమైనా పోరాడుతుందన్నారు. తాను మైదుకూరు అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

బైకు అదుపుతప్పి కిందపడ్డ చిన్నారులు

● ఇరువురికి తీవ్ర గాయాలు


తీవ్రంగా గాయపడిన హరినందన్‌రెడ్డి, వర్షిత

పులివెందుల రూరల్, మే 2: పట్టణంలోని రంగనాథస్వామి ఆలయం రింగురోడ్డు నందు జరిగిన ప్రమాదంలో ఇరువురు చిన్నారులకు తీవ్రగాయాలైన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం సాయంత్రం 14 ఏళ్లు కలిగిన హరినందన్‌రెడ్డి, నాలుగేళ్ల వర్షిత, మరో బాలుడు కలిసి స్కూటీపై ఇంటి నుంచి రంగనాథస్వామి ఆలయం వైపు వెళ్తున్నారు. ఆ సమయంలో స్పీడ్ బ్రేకర్ వద్దకు రాగానే బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న కరెంటు పోల్‌కు ఢీకొట్టారు. వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. హరినందన్‌రెడ్డికి, వర్షితకు తీవ్రగాయాలు కాగా మరో బాలుడికి స్వల్పగాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగి ఆసుపత్రికి తరలించినప్పటికి సంబంధించిన వారు ఎవరో తెలియకపోవడంతో బైకు నెంబర్ సాయంతో వివరాలు సేకరించి తల్లిదండ్రులకు విషయం తెలియజేశారు. ఏరియా ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు వైద్యుల సూచనతో హరినందన్‌రెడ్డిని, వర్షితను కడపకు తరలించారు. ఈ ప్రమాదంలో హరినందన్‌రెడ్డికి ముక్కు, చెవిలో నుంచి రక్తం వచ్చినట్లు ప్రమాదాన్ని చూసిన పలువురు చెప్పారు. హరినందన్‌రెడ్డి తండ్రి మహేశ్వర్‌రెడ్డి పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. పోలీసులు ప్రమాద వివరాలను సేకరించారు.

వలంటీర్లతో ఓటరు స్లిప్పుల పంపిణీ తగదు

● బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌వోకు వినతి


తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న సురేష్‌నాయుడు, ముక్తియార్‌లు

ప్రొద్దుటూరు, మే 2: వలంటీర్ల సహాయంతో బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని, వీరిపై ఎన్నికల నిఘా అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు సురేష్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ వీఎస్ ముక్తియార్‌లు ఆరోపించారు. ఆ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు అందరూ రాజీనామా చేసి వైసీపీ ప్రచారంలో పాల్గొంటుంటే వారితో బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయడం దారుణమన్నారు. మున్సిపాలిటీలోని 34, 37 వార్డులలోని దొరసానిపల్లె గ్రామంలో ఓటరు స్లిప్పులను వలంటీర్లు పంపిణీ చేశారని, ఇందుకు బాధ్యులైన బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, 24వ వార్డు నాయకుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

● ఆచూకీ కనుగొని స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు

చిన్నమండెం, మే 2: మండలంలోని బోనమల గ్రామ పంచాయతీలో నలుగురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైనట్లు ఎస్ఐ రమేశ్‌బాబు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... బోనమల హరిజనవాడ నివాసి అయిన శెట్టిపల్లె వరదరాజు భార్య అఖిల అలియాస్ (వాణి) తన భర్తతో ఏప్రిల్ 30న ఘర్షణ పడి మే 1న ఉదయం 6- 9 గంటల సమయంలో తన నలుగురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. వీరిలో ముగ్గురు మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటుండగా, చిన్న కుమారుడు ఇంటివద్దే ఉంటున్నాడు. కాగా భార్య, భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో పిల్లలను వెంటపెట్టుకొని తల్లి కనిపించకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారించి గురు వారం సాయంత్రం వారి ఆచూకి కనుగొని స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు.


బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమశేఖర్

తంబళ్లపల్లె, మే 2: టీడీపీ రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కోసువారిపల్లె పంచాయతీ అనిగానిపల్లెకు చెందిన పి.సోమశేఖర్ నియమితులయ్యారు. పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహనరాజు ఆదేశాలతో పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేయగా గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి చేతుల మీదుగా సోమశేఖర్ నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సోముశేఖర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషిచేస్తానన్నారు. తనకీ అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గాలి మాట నీటి మూట

- మాటిచ్చారు.. మడమ తిప్పారు
- తాగు, సాగునీరు.. వైద్యసేవలకు తూట్లు
- హామీలు మరిచిన పాలకులు
- మోసగించారని ప్రజల ఆగ్రహం


ఝరికోన ప్రాజెక్టు మొరవ

సుండుపల్లె, మే 2: జగన్ చెప్పాడంటే చేస్తాడు అంతే.. అని రాష్ట్రమంతా ప్రచారం చేస్తున్న వైసీపీ నేతల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే వంద శాతం హామీలు అమలు చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదని డప్పు కొడుతున్న పాలకులు ఇచ్చిన హామీలను మరిచిపోవడం విడ్డూరంగా ఉందని సుండుపల్లె మండల ప్రజలు వైసీపీపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మండల ప్రజలకు వైసీపీ జెండా సాక్షిగా ప్రమాణం చేసి రైతులకు సాగు, తాగునీరు, మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మాటిచ్చారు. వారి మాటలను నమ్మిన 42 వేల మంది ఓటర్లను మోసం చేశారని విమర్శలు వస్తున్నాయి. ప్రజలకు తీరా తెలిసి వచ్చేలోపు ఐదేళ్ల వైసీపీ పాలన ముగిసింది. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారు. ఏ మంచి చేశారని మొహం పెట్టుకుని వచ్చి ఓటు అడుగుతున్నారని ఓటర్లు వైసీపీ అభ్యర్థులు, నేతలను నిలదీసే పరిస్థితి మండలంలో తలెత్తుతోంది.

కలగానే 30 పడకల ఆస్పత్రి

సుండుపల్లె మండలం ఓ మారుమూల ప్రాంతం. సుమారు లక్షకు పైగా జనాభా కలిగిన మండలంలో సరైన వైద్యం అందక నిరుపేద కుటుంబాలు వందలు, వేలు, లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు వైద్యం పొందాల్సిన దయనీయ పరిస్థితి దాపురించింది. మెడికల్ మాఫియా ప్రజల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నాయి. 14 గ్రామ పంచాయతీల్లో 261 పల్లెల నుంచి ప్రజలు నిరంతరం మండల కేంద్రానికి పలు రోగాలతో వచ్చే పరిస్థితి ఉన్నా వైద్యం రోగులకు అందని ద్రాక్షలా మారిందని ప్రజలు వాపోతున్నారు. సుండుపల్లెలో నేడో.. రేపో 30 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామని గాలి మాటలు చెప్పడం తప్ప వారి హామీలు నెరవేర్చిన పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. 2019 ఎన్నికల సమయంలో ఎంపీ, ఎమ్మెల్యేలు 30 పడకల ఆస్పత్రి వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే శంకు స్థాపన చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పిన మాటలు నేటికీ నీటిపై రాత ల్లాగే మిగిలిపోయాయి. కనీసం ప్రసవాలు జరిగినా తల్లీబిడ్డలు, ఇతర రోగులు ఉండలేని దయనీయ పరిస్థితి సుండుపల్లె ప్రభుత్వ వైద్యశాలలో దాపురించింది. ఎన్నికలు వస్తున్నాయి మళ్లీ అవే హామీలు గుప్పించి జనాల ఓట్లు దండుకునే ప్రయత్నం చేయడం తప్ప ఇంకేమీ లేదని మండల ప్రజలు బహిర్గతంగా మాట్లాడుకుంటు న్నారు.

టీడీపీ మొదలెట్టింది...
వైసీపీ పక్కకు నెట్టింది

2019 ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థులు ఇచ్చిన హామీలు కలగానే మిగిలిపోయాయి. రోళ్లమడుగు నీటి పథకం కరువు సీమలో ప్రజల దాహార్తి తీరుస్తుందని ఎదురుచూస్తున్న ప్రజలకు నిరీక్షణే మిగులుతోంది. ఏడేళ్ల కిందట టీడీపీ ప్రభుత్వంలో వెనుకబడిన ప్రాంతాలకు కేటాయించిన అభివృద్ధి నిధుల నుంచి రూ.50 కోట్లతో రోళ్లమడుగు నీటి పథకం మంజూరైంది. ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలన్నదే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని మంజూరు చేసింది. 2018 నాటికి పూర్తి కావాలన్న లక్ష్యమైనా పను లు పూర్తి కాలేదు. కొన్ని పనులు పూర్తి కాగా వాటికి రూ.13 కోట్ల చెల్లింపులు జరిగాయి. ఆ తర్వాత గడువు దాటిపోవడం, నిధులు లేక ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. పాలిమేరపల్లె, చిన్నగొల్లపల్లి, మడితాడు, సుండుపల్లె, రాయవరం పరిధిలో 86 పల్లెలకు ఈ పథకం పూర్తయితే నీరందుతుంది. ఎంతో ప్రతిష్టాత్మకంగా టీడీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ఈ పథకం ప్రారంభమైంది. మళ్లీ 2024 ఎన్నికల సమయంలోనూ తాగునీటి సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరించి ఎన్నికలకు వస్తామని అధికార పార్టీ నేతలు చెప్పిన హామీలు పరిష్కరించడం పక్కన పెడితే కనీసం వైసీపీ పాలనలో పనులు ప్రారంభించక పోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వైఎస్ఆర్ ఆశయానికి తూట్లు

నిండా నీరున్నా, కాల్వలు లేకపోవడంతో భూములన్నీ బీడు వారి, సాగుకు నోచుకోని పరిస్థితి ఝరికోన జలాశయం పరిధిలో నెలకొంది. జలయజ్ఞంలో భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో పుష్కరకాలం కిందట అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో బాహుదా నదిపై సుండుపల్లె, సంబేపల్లె, కేవీపల్లి మండలాల సరిహద్దులో ఝరికోన జలాశయం సుమారు 0.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాల్వల నిర్మాణం నిమిత్తం శంకుస్థాపనకు ముహూర్తం నిర్ణయించినా, చివరి క్షణంలో ఆర్థికశాఖ అనుమతి రాక కార్యక్రమం రద్దయింది. ప్రభుత్వాలు మారినా పంట కాల్వల నిర్మాణానికి మోక్షం లభించలేదని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో పాలకులు వచ్చి గాలిమాటలు చెబుతున్నారే తప్ప కాల్వ నిర్మాణం చేసింది లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


అర్ధాంతరంగా ఆగిన రోళ్లమడుగు వాటర్ ట్యాంకుల నిర్మాణం


కొలిమిట్ల వరకు వేసిన పైపులైను



సుండుపల్లె ప్రాథమిక వైద్య కేంద్రం

కాల్వలు తవ్విస్తామని మాట తప్పారు



ఝరికోన ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి సాగునీటి కాల్వలు తవ్విస్తామని 2019 ఎన్నికల సమయంలో వైసీపీ నేతలు చెప్పారు. ఓట్ల కోసం రైతులను మోసం చేయడం దౌర్భాగ్యం. సాగునీటి కాల్వలు పూర్తి అయితే మండల రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. చెరువులు, కుంటలు నీటితో కళకళలాడతాయి. ప్రాజెక్టు నుంచి బాహుదానదిలో కాల్వలు ఏర్పాటు చేయకపోవడం రైతులను మోసం చేసినట్టే అవుతుంది. మాట తప్పం మడమ తిప్పమని చెప్పి మోసం చేశారు.

సుబ్బరామరాజు, రైతు మిత్ర సేవా సంఘం అధ్యక్షుడు

నీటి పథకం పూర్తి చేయాలి



టీడీపీ ప్రభుత్వంలో సుండుపల్లె మండలంలో మొదటి విడతగా 163 పల్లెలకు తాగునీటిని అందించాలన్న సంకల్పంతో రోళ్లమడుగు నీటి పథకాన్ని శంకుస్థాపన చేశారు. వైసీపీ అధికారం లోకి వచ్చిన తరువాత ఐదేళ్లలో కనీసం పనులు ప్రారంభించకపోవడం దౌర్భాగ్యం. నీటి పథకం పూర్తి కావాలంటే మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తేనే జరుగుతుంది. ప్రస్తుతం మండలంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

రామాంజులు, చెన్నంశెట్టిపల్లె

హోరెత్తిస్తున్న ప్రచార రథాలు

పోటాపోటీగా వైసీపీ, టీడీపీ, కాంగ్రెస్ వాహనాలు
ప్రచారంలో వాహనాలదే అగ్రస్థానం


పులివెందుల రూరల్, మే2:పులివెందులలో ఎన్నడూ లేని విధంగా ప్రచార రథాలు హోరెత్తిస్తున్నా యి. ఒకనాడు అభ్యర్థులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఓట్లు అభ్యర్థించేవారు. అభ్యర్థిని పదేపదే గుర్తుచేసేలా గోడలపై పేర్లు రాసి ఓటు వేయాలని కోరేవారు. ఇది గతం. ఇపుడు ట్రెండ్ మారిపోయింది. ప్రచార రథాలు ఓటర్లకు చేరువ అవుతున్నాయి. తమ అభ్యర్థులను పదేపదే గుర్తుచేస్తూ వీధివీధిలో, వాడవాడల్లోనూ ప్రచార రథాలు డీజె సౌండ్ సిస్టం తో హోరెత్తిస్తున్నాయి. వాహనాల ముస్తాబు, పాటలతో అభ్యర్థి బలం బయటపెట్టేస్తున్నాయి. ఒక పార్టీకి మించి మరో పార్టీ వాహనాలను ఏర్పాటుచేసి పట్టణంలో తిప్పుతూ ప్రచారాలు సాగిస్తున్నాయి. ప్రజల్లో ఊపు తెచ్చేలా డీజే సౌండ్ సిస్టం ఏర్పాటుచేశారు. ఆయా పార్టీల అధినేతలు, అభ్యర్థి ఫొటోలు, పార్టీ జెండాలు, లైటింగ్, డీజే సిస్టమ్‌లు వాహనాలను తయారు చేసి అభ్యర్థుల కంటే ముందే ఆయా ప్రాంతాల్లో వాహనాలు దర్శనమిస్తున్నాయి. పులివెందులలో వైసీపీ, టీడీపీ కాంగ్రెస్ పార్టీలు తమ ప్రచార రథాలను వాడవాడలా పంపిస్తున్నారు. కాంగ్రెస్ జీపులు, ఆటోలు, డిజిటల్ డిస్ప్లే సెట్టింగ్‌తో వైఎస్ షర్మిల సభలు వీడియోలను ప్రదర్శిస్తూ ప్రచారంలో ఒకడుగు ముందున్నారు. ఏదిఏమైనా ప్రచారంలో అభ్యర్థులకు కంటే వాహనాలే ముందున్నాయనడంలో సందేహం లేదు.


పులివెందులలో టీడీపీ ప్రచార రథం




పులివెందులలో డిజిటల్ డిస్ప్లే సెట్టింగ్‌తో ప్రచార రథంతో వైఎస్ షర్మిల ప్రసంగం

కార్యకర్తలకు వేలు.... నేతలకు కోట్లు..!



రైల్వేకోడూరు, మే2: ఏ పార్టీలోనైనా ఎన్నికల సమయంలో కార్యకర్తలకు వేలాది రూపాయలు, నేతలకు కోట్లు ఇస్తు న్నారని ప్రచారం రైల్వేకోడూరులో జోరుగా సాగుతోంది. ప్రతి ఎన్నికల్లోనూ ఇదే తంతు సాగుతోంది. ఓట్లు కల్గిన నేతలను పట్టుకోవడం వారికి నచ్చజెప్పడం అడిగినంత ఇస్తుంటారు. మొదటి నుంచీ జెండా పట్టుకుని నడుస్తున్న కార్యకర్తలకు వేల రూపాయలు ఇస్తారు. ఇదే విషయమై ఎక్కడా చర్చనీయాంశంగా మారింది. బాగా ఓటు శాతం ఉన్న కార్యకర్తలకు అడిగిన సొమ్ములు ఇవ్వకపోవడం, ఓట్లు లేని నేతలకు కోట్లు ఇవ్వడం ఏమిటని పలు పార్టీల కార్యకర్తలు నేతలను నిల దీస్తున్నారు. ఇటీవల ఒక పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తన నామినేషన్‌కు జనాలు రావాలని పంచాయితీకి రూ. 50 వేలు ఇచ్చినట్లు ప్రచారం సాగింది. ఇదే నేతలకు ఇంకెంత ఇచ్చి ఉంటారో అని రైల్వేకోడూరులో చర్చ సాగుతోంది. వేలు, లక్షలు, కోట్లు డబ్బులు ఎక్కడివి ఎలా వస్తున్నాయి, ఎలా ఇస్తున్నారు, ఎక్కడి నుంచి వస్తున్నాయనేది అంతుపట్టడం లేదు. ఇది కూటమికి కలసి వచ్చేలా ఉందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు.

ఇంటి వద్దకే ఓటు



కడప (ఎర్రముక్కపల్లె), మే2: ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం తాజా నిర్ణయం తీసుకుంది. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు ఇంటి వద్దే ఓటు వేసే అవకాశం కల్పించింది. వీరు పోలింగ్ కేంద్రానికి వెళితే సరే లేదంటే అధికారులు ఇంటి ఇవద్దకే వచ్చి వారి ఓటును వినియోగించుకునేలా రూపకల్పన చేసింది. సర్వేలో గుర్తించిన వారి ఇళ్లకు పోలింగ్ అధికారులు వెళ్లి వారి దగ్గర ఉండి ఓటు వేసేలా చర్యలు చేపడుతున్నారు. తొలివిడత మే 7,8 తేదీల్లో జరగనుంది. ఈ రెండు తేదీల్లో ఓటు వేయలేని వారికి మరోసారి 9, 10 తేదీల్లో ఓటు వేసేలా ఎన్నికల సంఘం ప్రణాళిక రూపొందించింది. కార్యక్రమంలో ఏఆర్‌ఓ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారు. సహాయకులుగా సెక్టోరియల్ అధికారులు, బీఎల్‌ఓలు పోలీసు సిబ్బంది, వీడియోగ్రాఫర్లు, పోలింగ్ కేంద్రాల పరిధి ఏజంట్లు ఉంటారు.

మీకు తెలుసా...

బైండోవర్ అంటే...

కడప (ఎర్రముక్కపల్లె), మే 2: ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తరచూ వినిపించే మాట బైండోవర్. అనగా బాండ్ ఫర్ గుడ్ బిహేవియర్. ఎన్నికలు జరుగుతున్న సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలి గించే వారిపై అధికారులు ప్రత్యేక నిఘా పెడతారు. అలాగే గొడవలు సృష్టించేవారు, రౌడీషీటర్లు, బెల్టు దుకాణదారులు, ముఖ్యంగా అసాంఘిక శక్తులపై నిఘా ఉంచుతారు. ఎన్నికల సమయంలో ఫలానా వ్యక్తులతో సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని గ్రహిస్తే అతడి చర్యలు అనుమానాస్పదంగా ఉన్నాయని రుజువైతే పోలీసులు బైండోవర్ చేస్తారు. అటువంటి వారిని తహసీల్దారు, ఆర్డీఓ ఎదుట హాజరు పరుస్తారు. ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక చర్యలు చేయబోమని బాండ్ పేపరు మీద రాతపూర్వకంగా హామీ తీసుకుంటారు. ఆవ్యక్తి ఆ రోజు నుంచి ఏడాది పాటు ఎలాంటి నేరాలకు పాల్పడకూడదు. అలా పాల్పడితే ఇచ్చిన బాండ్ ఎంత మొత్తం నగదు నమోదు చేసి ఉంటారో అంత మొత్తం జరిమానా చెల్లించాలి. అలా చెల్లించకపోతే నేరంగా పరిగణిస్తారు. అతడిపై ఏపీసీ సెక్షన్ 106, 107, 108. 110 కింద కేసు నమోదు చేస్తారు. రెండు అంత కన్నా ఎక్కువసార్లు బైండోవర్ అయితే రౌడీ షీట్ నమోదు చేసే అవకాశం కూడా ఉంది. అక్రమంగా పోలీసులు బైండోవర్ చేశారని ఎవరైనా భావిస్తే హైకోర్టులో రెడ్‌పిటిషన్ దాఖలు చేసుకోవచ్చు.

ఆయా రాం.. గయా రాంలు ఎవరబ్బా!




కలికిరి, మే 2: రాజకీయాల్లో ఆయా రాం.. గయా రాంల పాత్ర అబ్బో తక్కువేమీ కాదు. సాధారణ ఎన్నికలు, అసెంబ్లీ పార్లమెంటులో బలపరీక్షలు తదితర కీలక సమయాల్లో ఈ ఆయా రాం, గయా రాంలు చక్రం తిప్పుతుంటారు. ప్రజల దృష్టినంతా తమ వైపు మళ్లించుకుంటారు. మన పక్క అయితే ఏదో 'గోపీ'లంటాం (గోడమీద పిల్లులు)గానీ ఈ ఉత్తరాది నుంచి వచ్చిన ఆయా రాం.. గయా రాంలవి మాత్రం మహా గొప్ప విన్యాసాలే. వీళ్ల కథేందో ఒకసారి చూద్దాం. అసలు ఈ ఆయారాం.. గయా రాంలు ఇద్దరు కాదు ఒక్కరే అంటే నమ్మ శక్యం కాదు. 1967 హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పల్వాల్ జిల్లా హోదల్ అసెంబ్లీ స్థానం నుంచి గయా లాల్ ఇండిపెండెంట్‌గా గెలుపొందారు. సీఎం ఎన్నిక కోసం గయా లాల్ ఓటు కీలకమై కూచుంది. ఈ మహానుభావుడు ఒక్క రోజులోనే ఏకంగా మూడు పార్టీలు మారారు. చివరకు కాంగ్రెస్ గూట్లోకొచ్చి పడ్డాడు. ఆ పార్టీ నాయ కుడు, సీఎం రేసులో వున్న రావు బీరేంద్ర సింగ్ ఇట్లా కాదని గయా లాల్ మా వాడే నంటూ నేరుగా విలేకరుల ఎదుట హాజరు పరిచారు. గయా లాల్‌ను పరిచయం చేస్తూ 'అప్పుడు గయా రాం.. ఇప్పుడు ఆయా రాం' కితాబిచ్చారు. ఇక అప్పట్నుంచీ పార్టీలు ఫిరాయించే వారిని ఆయా రాం.. గయా రాంలుగా పిలవడం మామూలైంది.

సమ్మర్ హాలిడేస్...

ఎన్నికల సంబరాల్లో చిన్నారులు


పార్టీ జెండాలు పట్టుకుని సంబరాలు చేసుకుంటున్న చిన్నారులు

రాజంపేట, మే2: సమ్మర్ హాలిడేస్ సందర్భంగా ఇంటిపట్టున ఉండాల్సిన చిన్నారులకు ఎన్నికల పండుగ బాగా కలిసి వస్తోంది. ఇంటి వద్ద ఉండాల్సిన ఈ చిన్నారులు ప్రతి గ్రామంలోనూ తమ తల్లిదండ్రులు, చుట్టుపక్కల వారు ఆయా పార్టీల జెండాలు పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రచారాలు చేసుకుంటే ఈ చిన్నారులకు అది పెద్దపండుగలా అనిపిస్తోంది. పెద్దపెద్ద మైకుసెట్టులు, డీజేలతో హోరెత్తిస్తూ ముందుకు సాగుతున్న ప్రచార రథాల వెంబడి చిన్నారులు కేరింతలు కొడుతూ ఆయా పార్టీల జెండా లు పట్టుకుని తన్మయంతో ఉదయం నుంచి సాయంత్రం, సాయంత్రం నుంచి రాత్రి వరకు చిన్నారులంతా ఏకమై సందడిగా తిరుగుతూ సంబరాల్లో మునిగిపోతున్నారు. చిన్నారులకు ఇదొక పెద్ద పండుగ అయిపోయింది. మరో పదిరోజుల వరకు ఈ పండుగ వారికి సమ్మర్ హాలిడేస్‌లో బాగా పనికివస్తుంది.

గొడ్డలి పార్టీకి కుల'పోటు'!



కలికిరి, మే 2: కొన్ని గుర్తులు, పేర్లు ఏవేవో యదార్థ సంఘటలను గుర్తు చేస్తూ వుంటాయి. అలాంటి సంఘటనే ఓ అడవిలో జరిగింది. ఒక పెద్ద అడవిలో ఎన్నికలొచ్చాయట. అడవిలో వుండే అన్ని చెట్లకు, జంతువులకూ ఓటు హక్కు కల్పించారు. ఎన్నికల్లో అడవిలో వుండే సెలయేరు, ఓ గొడ్డలి పోటీ పడ్డాయి. చెట్లన్నీ జంతువుల ను కూడేసి 'అయ్యా.. ఈ గొడ్డలి మాకు నిత్య ప్రత్యర్థి. దీంతోనే మా జాతి ఎదుగుదల లేక మొత్తం నాశనమైపోతోంది. దీన్ని బలపరిస్తే ఇక అడవి రావణ కాష్టమవుతోంది అంటూ ప్రచారం మొదలెట్టారు. ఈ సెలయేరే మాకు ప్రాణాధారం. మీరంతా కూడా ఎన్నికల్లో సెలయేరుకు ఓటేసి గెలిపించాలని' కోరాయి. జంతువులన్నీ కూడ బలుక్కుని చెట్లు చెపుతున్నది నిజమే కదా ఈ గొడ్డలితో చెట్లకే కాకుండా తమకు కూడా ముప్పుందని అంగీకరించాయి. అంతేగాకుండా సెలయేరు మనక్కూడా ప్రాణా ధారమే కదా. అది లేకపోతే మనం బతికేదెలా అంటూ సెలయేరుకే ఓటేసేందుకు జంతువులన్నీ ఏకగ్రీవంగా తీర్మానించాయి. ఎన్నికలు ముగిశాయి. గొడ్డలి చిత్తు చిత్తుగా ఓడిపోతుందని అన్ని సర్వేలు కూడా నిగ్గుదేల్చాయి. లెక్కింపు పూర్తయ్యింది. అనూహ్య రీతిలో గొడ్డలి పెద్ద మెజార్టీతో గెలిచింది. పాపం! చెట్లకూ, జంతువులకూ ప్రాణాధారంగా వున్న సెలయేరు మోసపోయి ఓడిపోయింది. అంతా ఆశ్చర్యపోయారు. ఏం జరిగిందో అర్థం కాక జంతు నేతలు చెట్ల నేతలను పిలిచి గొడ్డలి ఎలా గెలిచిందని నిలదీశాయి. అప్పుడు ఆ చెట్లు ఇలా చెప్పుకొచ్చాయి. 'నిజమే సెలయేరు వల్ల మీరు మేము బతుకుతున్నాము. గొడ్డలి మాకు బద్ధ శత్రువు. దాని వల్ల మా జాతి అంతరిస్తోంది, ఇదీ నిజమే. అయితే గొడ్డలికున్న కర్ర మాత్రం మా కులంది. దాన్ని చూసి గెలిపించాల్సి వచ్చింది.' బహుశా ఇది విన్న ఆ జంతువులన్నీ రాత్రికి రాత్రే వేరే అడవికి పారిపోయినట్టున్నాయి.

ఇదో ఖర్చూ....

కండువాల గిరాకీ... ఎంతెంతో నయా...



రాజంపేట, మే2: ప్రస్తుతం కండువాలకున్న గిరాకీ అంతాఇంతా.. ప్రధాన పార్టీలకు సంబంధించిన టీడీపీ, వైసీపీ, బీజేపీ పార్టీల కండువాలకు పెద్దఎత్తున డిమాండ్ ఉంది. ఈ మేరకు ఆయా పార్టీల నేతలు లక్షల్లో ఈ కండువాలను కొనుగోలు చేశారు. ఏ చోటుకు వెళ్లినా కండువాలను గట్టాలకు గట్టాలకు తెచ్చుకుని ఇతర పార్టీల నేలను తమ పార్టీలో చేర్చుకునే సమయంలోనూ, ప్రచారాల్లోనూ, ర్యాలీల్లోనూ, బహిరంగ సభల్లో వేసుకుంటున్నారు. కండువాలు లేకుంటే ముందుకు సాగే ప్రసక్తే లేదు. ఎన్నికల ప్రధాన సామాగ్రిగా ఈ కండువాలు పెట్టుకుని ఆయా పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఒక్కో ఎమ్మెల్యే స్థానానికి, ఎంపీ స్థానానికి పోటీచేసే అభ్యర్థులు లక్షల్లో ఈ కండువాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ కండువాలు ప్రస్తుతం సరాసరి రూ.30 పడుతున్నట్లు సమాచారం.. అందువల్ల ఒక్కో అభ్యర్థికి అర్ధకోటికి పైబడి ఖర్చు అవుతున్నట్లు సమాచారం.

నేతల పాట్లు....

జన సమీకరణకు డబ్బు చెల్లించాల్సిందే



పోరుమామిళ్ల, మే 2: ఏ పార్టీ కార్యక్రమమైనా, రోడ్‌షో, బహిరంగ సమావేశాలైనా విజయ వంతం కావాలంటే జన సమీకరణ తప్పనిసరి. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రధాన పార్టీల కార్యక్రమాలు, బలప్రదర్శనకు ప్రజలు, మహిళలను తీసుకువచ్చేందుకు మధ్యవర్తులు, చోటా మోటా నేతలు బేరాలు కుదుర్చుకుంటుంటారు. పెద్దపెద్ద పార్టీల నేతల కార్యక్రమాలకు రూ.500, 400వంతున డబ్బు చెల్లిస్తున్నారు. రెండురోజుల కిందట జరిగిన ఎంపీ రోడ్‌షోకు ఓ వర్గం వారు ప్రజల ను మహిళలను ఈ కార్యక్రమాల్లో పాల్గనేందుకు పిలుచుకువచ్చి కొంత మందికి డబ్బు ముట్టజెప్పకపోవడంతో వారి నుంచి నేతలకు శాపనార్థాలు మొదలయ్యాయి. చిన్నపిల్లలను సైతం ఈ కార్యక్రమాలకు తీసుకు రావడం డబ్బు అడిగితే మైనార్టీ తీరని పిల్లలకు ఎందుకు డబ్బిస్తాం, మీకు ఇస్తున్నాం కదా, వాళ్లకు కూడా డబ్బు ఇవ్వాలా అంటుండడంతో తిట్లదండకం అందుకుంటున్నారు. కొందరు అయితే గ్రామాలకు ఫోను చేసి తమ కార్యక్రమాలకు జనాలు కావాలని ఫోను చేయగా, ముందు డబ్బు పంపించండి, తరువాత జనాలను పిలుచుకు వస్తామని చెప్పడంతో ఆ నేతలు మిన్నకుండిపోతున్నారు. ఈ పదిరోజుల పాటు ప్రధానపార్టీల నేతల కార్యక్రమాలకు జన సమీకరణకు డబ్బు వెచ్చించా ల్సిందేనని, ఏ ఖర్చు పెట్టినా ఈ ఎన్నికలు అయిపోయే వరకు ఎలాగోలా నెట్టుకొస్తే తరువాత చూద్దాం అన్న రీతిలో ఉన్నారు నేతలు. మరికొందరైతే అదే పనిగా ఈ రోజు ఫలానా నాయకుని కార్యక్రమం అయిపోయింది. రేపు మీదేమన్నా ఉంటుందా, జనాలు కావాలంటే ముందుగానే చెప్పండి అంటూ సందేశాలు పంపుతున్నారు. మొత్తం మీద ఈ జన సేకరణకు నాయకులు డబ్బులు అలవాటు చేయడంతో మిగిలిన వారు తలలు పట్టుకుంటున్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తాం : పుట్టా




మైదుకూరు, పాతపాలంలో వైసీపీ నాయకులను టీడీపీలోకి చేర్చుకుంటున్న మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు, మే 2 : వైసీపీ యువజన రాష్ట్ర కార్యదర్శి తప్పెట శశిధర్‌రెడ్డి సహా పలువురు వైసీపీ నాయకులు గురువారం మైదుకూరులో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు తప్పెట శశిధర్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మున్నా, కరీం, కొండారెడ్డి, సుధాకర్‌రెడ్డితదితరులు దాదాపు 100 కుటుంబాల వారు పట్టణంలోని రాయల్ కూడలికి చేరుకొని పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి కండువాలు కప్పి టీడీపీలోకి చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.కాగా వైసీపీ కోసం కష్టపడితే ఎమ్మెల్యే తనను వాడుకొని తన ఇంటిని లాక్కున్నాడని తప్పెట శశిధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కాగా టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం పట్టణంలోని 5 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

పాతపాళెంలో వైసీపీ నాయకులు చేరిక..: పట్టణంలోని 10వ వార్డులో పాతపాళెంకు చెందిన వైసీపీ నాయకులు గవిరెడ్డి మామమోహన్‌రెడ్డి, రామిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, దామోదర్, నారాయణ తదితరులకు చెందిన దాదాపు 40 కుటుంబాల వారిని పుట్టా సుధాకర్‌యాదవ్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

దువ్వూరు (మైదుకూరు)..: దువ్వూరు మండలంలోని నారాయణపల్లెలో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు గుర్రాల ప్రతాప్‌రెడ్డి, పాతకోట ఈశ్వరరెడ్డి, బాలిరెడ్డి. వెంకట సుబ్బయ్య, రమణయ్య, నారాయణ తదితర దాదాపు 20 కుటుంబాల వారు చేరుకొని టీడీపీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఖాజీపేట..: వైసీపీ అయిదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ మైదుకూరు అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ అన్నారు. గురువారం మేజర్ పంచాయతీలోని సుంకేసుల, హరిజనవాడలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఇన్‌చార్జి వెంకటస్వామి, నాయకులు గోవిందరెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి, క్రిష్ణచైతన్యరెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, ఫరూక్, జిలానీ, హబీబ్, పూలసుల్తాన్, షమీ, గోవిందు సుబ్బయ్య, ప్రతాప్‌రెడ్డి, రాము, దుగ్గిరెడ్డి సరళ, లక్ష్మీదేవి, నాగశివారెడ్డి, జలీల్, వెంకటరామిరెడ్డి, మురళీకృష్ణ, సుంకు సత్యం, పల్లె గంగాధర్, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారిమఠం..: మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ గురువారం మండలంలోని ముడుమాల గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని మండల ప్రచార సమన్వయ కర్త పుట్టా ఆనంద్‌యాదవ్ ప్రజలకు తెలిపారు. అలాగే ఇద్దరు వృద్ధురాళ్లు ఎన్నికల ఖర్చుల నిమిత్తం 516 రూపాయలు చందాను పుట్టా ఆనంద్‌యాదవ్‌కు అందించారు.



దువ్వూరులో వైసీపీ నాయకులను చేర్చుకుంటున్న పుట్టా సుధాకర్‌యాదవ్



ఖాజీపేటలో మహిళలకు పథకాలు వివరిస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్

15 కుటుంబాలు వైసీపీ నుండి టీడీపీలో చేరిక..: బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని 15 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలోకి పుట్టా అనంద్‌యాదవ్ సమక్షంలో చేరారు. చేరినవారిలో కల్లూరు మస్తాన్‌వలి, చిన్నదస్తగిరి, నాగూరుబాషా, రసూల్, నాగూరుబాషా, మస్తాన్, అబ్దుల్లా, మదర్‌వల్లి, సుబ్బరాయుడు, పీరమ్మ, దస్తగిరమ్మ, అయేషా, కరీమున్నీసా, మల్లిక,మౌనిక, ఇమాంబీ, దస్తగిరమ్మతో పాటు 15 కుటుంబాలు పుట్టా సమక్షంలో చేరారు. కార్యక్రమంలో చెన్నుపల్లి సుబ్బారెడ్డి ముడుమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, సాంబశివారెడ్డి, నాగయ్య, సురేంద్ర యాదవ్, వెంగల్‌రెడ్డి, రాఘవేంద్ర, ఆదిబోయిన రమణయ్య, మాజీ ఎంపీటీసీ రమేశ్, రసాయిల్, మీసాల దుగ్గిరెడ్డి, కొరివి చెన్నారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రాజేశ్వరెడ్డి, మాజీ సర్పంచ్ దారం బాలయ్య, వేమిరెడ్డి మునిరెడ్డి, వెంకటరత్నం, సుబ్రమణ్యం, చిలమలనారాయణ, టీడీపీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపండి




బద్వేలు..ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బొజ్జ రోశన్న, బీకోడూరు...రితీష్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలో చేరిన కుటుంబాలు

పోరుమామిళ్ల, మే 2 : వైసీపీ పాలనను సాగనంపాలని బద్వేలు మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ అన్నారు. గురువారం సాయంత్రం పోరుమామిళ్లలోని బలిజకోటవీధిలో సర్పంచ్ యనమల సుధాకర్ ఆధ్వర్యంలో వార్డుమెంబరు చెన్ను నాగలక్ష్మితో సహా 30 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలోకి చేరారు. అలాగే దమ్మనపల్లె మాజీ ఎంపీటీసీ చెన్ను వెంకటయ్య , మాజీ ఎమ్మెల్యేవిజయమ్మ సమక్షంలోవైసీపీ నుంచి టీడీపీలో చేరారు. బద్వేలు ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటువేసి బొజ్జ రోశన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బద్వేలుటౌన్..: బద్వేలు నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమమే తమ ధ్యేయమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని భావనారాయణనగర్‌లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలంటూ ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణఅధ్యక్షుడు వెంగల్‌రెడ్డి, మిత్తికాయల రమణ, జీవి సుబ్బారెడ్డి, ఝాన్సీరాణి, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, చెన్నక్రిష్టారెడ్డి, సింగరయ్య, విజయ్‌కుమార్,చంద్ర, సంజీవ్, రామయ్య, ఓట్ల సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అరాచకపాలనను అంతమొందిద్దాం.. వైసీపీ అరాచకపాలనను అంతమొందించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న అన్నారు. గురువారం కుమ్మరి కొట్టాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాచుపల్లెక్రిష్టారెడ్డి, వెంకటసుబ్బయ్య, జివి వెంకటేశ్వర్లు, శివమ్మ, పెద్దన్న, వెంగల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బద్వేలురూరల్..: ఎన్డీఏ కూటమిలో భాగంగా బద్వేలు బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొజ్జ రోశన్నను గెలిపించాలని బీజేపీ సీనియర్ నాయకులు కుప్పాల నరసింహులు, పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారెడ్డిలు కోరారు. గురువారం పట్టణంలోని బంకపాలెం, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బి.కోడూరు..: మండల పరిధిలోని సిరిగిరిపల్లె గ్రామంలో యువ నాయకుడు రితీష్‌రెడ్డి సమక్షంలో వైసీపీ నుంచి మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహబూబ్‌బాషా, గోవిందాయపల్లె నరసింహులు ,గురప్పడుతో పాటు మరో 30 కుటుంబాలు పార్టీలో చేరాయి. ఈ కార్యక్రమంలో ఓ.రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, అమర్‌నాథరెడ్డి, గోడి రమణారెడ్డి, జయరామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శేషారెడ్డి, దుగ్గిరెడ్డి, బాలయ్య, పవన్, భాస్కరెడ్డి, నవీన్, పి.సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, బాలిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్న గెలుపు కోసంటీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పోరుమామిళ్లమండలంలో విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బొజ్జ రోశన్న , టీడీపీ ఎంపీ అభ్యర్థిగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. గురువారం పోరుమమిళ్లలో సర్పంచ్ యనమల సుధాకర్‌తో పాటు బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు ఉద్దికట్ట, కొత్తవీధి, 13వవార్డు, తదితర ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు చిన్నయ్య తిరువెంగళాపురం, ఎస్సీ కాలనీ, దమ్మనపల్లె ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ కల్వకూరి రమణ మునల్‌రెడ్డిపల్లె, కాల్వకట్టతదితరప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు.

అట్లూరు..: అట్లూరు మండలంలో తుడురు, ఉప్పుటూరు, మద్దూరు పలుకాలనీల్లో గురువారం ఎన్‌డీఏ కూటమి నాయకులు, ఎంపీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డయ్య ఎల్.నారాయణరెడ్డి, పి.రాజశేఖరరెడ్డి, ఎన్.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్నకు కడప ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డికి సైకిలు గుర్తుకు ఓటువేయాలంటూ ఎన్‌డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాలు గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, రాము, గుజ్జల గోపాల్, ఈశ్వర్‌రెడ్డి, సాంబశివమూర్తి, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



పోరుమామిళ్ల.. బలిజకోటవీధిలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమక్షంలో వైసీపీ నుంచి టీడీపీలోచేరిన 30 కుటుంబాల వారు



అట్లూరులో ఇంటింటి ప్రచారంలో కూటమి నాయకులు

జగనే పాలన అట్టర్ ఫ్లాప్ : ఆది

జమ్మలమడుగు, మే 2: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన అట్టర్‌ఫ్లాప్ అయిందని, జమ్మలమడుగు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి విమర్శించారు. గురువారం జమ్మలమడుగులోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలకు సమస్యలున్నప్పుడు పలకాలని, వారిని తిప్పుకోకుండా పని చేసి పెట్టాలని అప్పుడే ఓటు అడిగేందుకు హక్కు ఉంటుందన్నారు. రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి, జమ్మలమడుగులో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి దృష్టి ఇసుక, మట్టి, కంకర అమ్ముకోవడం, భూకబ్జాలు దోచుకోవడం వారికి చేతనైన పరిపాలన అన్నారు. ఈనెల 5వ తేదీ జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల ప్రాంతానికి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వస్తున్నారని అన్నారు. ఆ రోజు ఎర్రగుంట్లలో గంటపాటు సభ ఉంటుందన్నారు. ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందన్నారు. చదిపిరాళ్ల రాజేష్‌రెడ్డి, సర్పంచ్ దేవిరెడ్డి గురుశేఖర్‌రెడ్డి, చౌడం జొల్లు కొండయ్య, ముద్రా సూర్యనారాయణరెడ్డి, కొమెర్ల రామలింగారెడ్డి పాల్గొన్నారు.



కొండాపురం రోడ్‌షోలో మాట్లాడుతున్న ఆదినారాయణరెడ్డి

కొండాపురం మండలంలో ఆదినారాయణరెడ్డి రోడ్‌షో

కొండాపురం,మే 2: గండికోట నిర్వాసితులకు పరిహారం ఇవ్వకుండా తాను అడ్డుకుంటున్నానని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం తగదని, వెంటనే పరిహారం ఇవ్వమని ఎలక్షన్ కమిషన్‌కు రాసిస్తానని మీరు పరిహారం ఇస్తారా అని ఎన్డీయే కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి ఎమ్మెల్యే కి సవాల్ విసిరారు.కొండాపురం మండలంలో చౌటిపల్లె,గండ్లూరు,కొండాపురం గ్రామాలలో గురువారం సాయంత్రం ఆయన రోడ్‌షో నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా, భూపేశ్‌ను కడప ఎంపీగా గెలిపించాలన్నారు.నాయకులు దేవగుడి శివనారాయణరెడ్డి, నాగేశ్వరరెడ్డి,నాగిరెడ్డి, వెల్లాల రామలింగేశ్వరరెడ్డి, గండ్లూరు శంకర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బాబుల్‌రెడ్డి, గోరిశెట్టిబాబు, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

దేవగుడి కుటుంబాన్ని ఆదరించండి

జమ్మలమడుగు, మే 2: సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ దేవగుడి కుటుంబాన్ని ఆదరించి ఇద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గురువారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలోని 11వ వార్డులో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సతీమణి చదిపిరాళ్ల అరుణ ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందించారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి కమలం గుర్తుకు, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. అలాగే జమ్మలమడుగు పట్టణంలో ఆదినారాయణరెడ్డి తమ్ముడు చదిపిరాళ్ల గోపాల్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. అలాగే జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి తరుపున చదిపిరాళ్ల గోవర్ధన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేకు కమలం గుర్తుపై ఎంపీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, మండలాధ్యక్షుడు సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, ధనిరెడ్డి కొండారెడ్డి, సూర్యపెద్దిరాజు, సురేష్ పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..: మే 2: వైసీపీ నుంచి గురువారం రాత్రి వై.కోడూరు సర్పంచ్ కే.వాసుదేవరెడ్డి తన అనుచరులు, వార్డు మెంబర్లు 50కుటుంబాలతో కలిసి ఆదినారాయణరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు.మాజీ సర్పంచి ఎస్.శివారెడ్డి, ఎం.మోహన్‌రెడ్డి, బీజేపీ ఇన్‌చార్జి ఎం.జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రాజారెడ్డి, తదితరులున్నారు.

కొండాపురం..: మండలంలోని కొండాపురం మాజీ సర్పంచ్ పి.విశ్వనాథ రెడ్డి ఆయన అనుచరులు ఎన్డీయే కూటమి జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి సమక్షంలో గురువారం రాత్రి వైసీపీ నుంచి ఎన్డీయే కూటమిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఇన్‌చార్జి దేవగుడి శివనారాయణరెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అదనపు పరిహారం ఇవ్వలేక పోయాం'

కొండాపురం,మే 2: గండికోట నిర్వాసితులలో కొందరికి అదనపు పరిహారం ఇవ్వలేకపోయామని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి గురువారం కొండాపురంలో నిర్వహించిన రోడ్‌షోలో తెలిపారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తే నెలరోజుల్లోనే పరిహారం ఇస్తామని పేర్కొన్నారు. మంత్రి బుగ్గన ఢిల్లీలో ఈ డబ్బుల క్లియరెన్స్ కోసం ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.

5న పోస్టల్ బ్యాలెట్ వారికి పోలింగ్

మైదుకూరు, మే 2 : మైదుకూరులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల తరగతి గదుల్లో ఈనెల 5న పోస్టల్ బ్యాలెట్ ఉన్న వారికి పోలింగ్ ఉంటుందని ఆర్వో చంద్రమోహన్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో గురువారం సాయంత్రం ఎమ్మెల్యే అభ్యర్థులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని హైస్కూల్‌లో 6 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెంది, పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తులు చేసుకున్న పీవో, ఏపీవో, మైక్రో పరిశీలకులు ఈ అవకాశం వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు తరువాత ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల వద్ద పెన్షన్‌దారుల పడిగాపులు

అవ్వా..తాతలను కష్టాలు పెడుతున్న జగన్

బద్వేలు, మే 2: ఒక్క అవకాశం ఇవ్వడంటూ జనాన్ని నమ్మించి పీటమెక్కిన జగన్ అవ్వ, తాతలనే కాదు అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. ఇంటికి పెన్షన్ పంపించే అవకాశాలు ఉన్నప్పటికీ కేవలంకుట్రతోనే జగన్ పెన్షన్‌దారులు అవస్థలు పెడుతున్నారన్న ఆరోపణలు సర్వత్రా విని పిస్తున్నాయి. ఎన్నికల వేళ పెన్షన్ దారులను ఇబ్బందులు పెట్టి ఆ నెపం ప్రతిపక్షాలపై నెట్టి రాజకీయంగా లబ్ధి పొందాలన్న కుయుక్తులతో పెన్షన్ దారులను అష్టకష్టాలు పెడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పెన్షన్ తీసుకునేందుకు బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో వలంటీర్ల ద్వారా పెన్షన్ పంపిణీ నిలిపేసి పెన్షన్ దారుల అకౌంట్‌లో బ్యాంకులో వేయడం జరిగింది. వేసవి ఎండలో బ్యాంకుల వద్ద పెన్షన్‌దారులు నానా అవస్థలు పడ్డారు. కొంత మందికి ఖాతాలు లేనప్పటికీ ఉన్నాయని వాటిలో జమచేసినట్లు చూపించారు. సచివాలయ సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పెన్షన్ కోసం నానా అవస్థలు పడుతున్నారు. సకాలంలో పెన్షన్ దారులకు చేతికి అందకుండా ఇన్నిరకాలుగా ఇబ్బందులు పెట్టేందుకు ఎన్ని అవకాశాలు ఉన్నాయో, అన్ని అవకాశాలను జగన్ ఉపయోగించడంతో పెన్షన్ దారులు నానా అవస్థలు పడుతున్నారనే విమర్శలు వినవస్తు న్నాయి. జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాల యాలున్నాయి. ఒక్కో సచివాలయంలో 8 నుంచి 10 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పెన్షన్ ఇంటికి వెళ్లి అందించవచ్చు. గత నెలలో కూడా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు రెండు రోజులలోనే అవ్వతాతలకు అందించారు.

మహారాజశ్రీ బద్వేలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 99/2024
తులసి మనోజ్‌కుమార్ సాయి తండ్రి లేట్ టి. వెంకట శివకుమార్‌బాబు, వయస్సు 27 సం., అశోక్‌నగర్, బద్వేల్‌టౌన్ & మున్సిపాలిటి, వైఎస్ఆర్ కడపజిల్లా - వాది
V/s
పోకల సాంబశివారెడ్డి తండ్రి పి. మల్లారెడ్డి, వయస్సు 50 సం., విద్యానగర్, బద్వేల్‌టౌన్ & మున్సిపాలిటి, వైఎస్ఆర్ కడపజిల్లా - ప్రతివాది
పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీపైన ప్రోనోటు బాకీ రూ. 10,28,800/-లు రాబట్టుకొనుటకుగాను దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 10-5-2024వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షముగా దావాను తీర్మాణించబడును.
పి.వి.ఎస్. ప్రసాద్
వాది తరపు అడ్వకేట్, బద్వేలు.

మహారాజశ్రీ బద్వేలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S. No. 100/2024
తులసి సౌభాగ్యలక్ష్మిదేవి భర్త లేట్ టి. వెంకట శివకుమార్‌బాబు, వయస్సు 52 సం., ఆంజనేయనగర్, బద్వేల్‌టౌన్ & మున్సిపాలిటి, వైఎస్ఆర్ కడపజిల్లా - వాది
V/s
పోకల సాంబశివారెడ్డి తండ్రి పి. మల్లారెడ్డి, వయస్సు 50 సం., విద్యానగర్, బద్వేల్‌టౌన్ & మున్సిపాలిటి, వైఎస్ఆర్ కడపజిల్లా - ప్రతివాది
పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీపైన ప్రోనోటు బాకీ రూ. 3,77,520/-లు రాబట్టుకొనుటకుగాను దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకేమైనా ఆక్షేపణలున్న యెడల 10-5-2024వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షముగా దావాను తీర్మాణించబడును.
పి.వి.ఎస్. ప్రసాద్
వాది తరపు అడ్వకేట్, బద్వేలు.

పేద ప్రజల సంక్షేమం కోసం టీడీపీ అధికారంలోకి రావాలి

ప్రొద్దుటూరు టౌన్, మే 2: పేద ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికోసం తెలుగుదేశం పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో ప్రజల జీవన ప్రమాణాలు పెరగడానికి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు సిద్దయ్య, రామూనాయుడు, సుబ్బరాజు, టప్పా మహబూబ్‌బాష పాల్గొన్నారు.

నేడు కూటమి అభ్యర్థుల రోడ్ షో

మైలవరం, మే 2: మైలవరం మండలంలో శుక్రవారం ఎన్డీయే కూటమి అభ్యర్థులు పర్యటించనున్నారు.కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డిలు రోడ్‌షో ద్వారా ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుంచి చిన్నకొమెర్ల, పెద్దకొమెర్ల, తలమంచిపట్నం, వద్దిరాల, దొడియం, రామచంద్రాయపల్లి, పొన్నంపల్లి, తొర్రి వేముల, నార్జాంపల్లి,మైలవరం, వేపరాల, దొమ్మర నంద్యాల గ్రామాల మీదుగా రోడ్ షో జరగనుంది. కార్యకర్తలు నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్డీయే కూటమి నాయకులు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గూడుమస్తాన్‌వలి గంధం

జమ్మలమడుగు, మే 2: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో పెన్నానది ఒడ్డున వెలసిన హజరత్ సయ్యద్ షా గూడుమస్తాన్‌వలి ఉరుసు కార్యక్రమాల్లో భాగంగా గురువారం రాత్రి గంధం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో దర్గాలో ఫాతెహాలు చేసి మొక్కుకున్నారు. దర్గా ప్రెసిడెంట్, కౌన్సిలర్ ముల్లాజానీ మాట్లాడుతూ గురువారం రాత్రి గంధం కే.శే. ఎస్.ఇమామ్‌హుస్సేన్ మనవళ్లు ఎస్.హాజీ బాష, మహబూబ్ వారి ఇంటి నుంచి సొంత ఖర్చులతో దర్గా వద్దకు చేరునని ఆయన తెలిపారు. అందులో భాగంగా దర్గా ప్రాంగణంలో రాత్రి పాటకచ్చేరి, డ్యాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం రాత్రి గంధం ఉత్సవాన్ని జమ్మలమడుగు పట్టణంలోని మెయిన్‌బజార్, పాత బస్టాండు, తదితర వీధుల్లో మెరువణితో దర్గా వద్దకు చేరుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దర్గా ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

సైకో జగన్‌ను ఓడించండి.. సైకిల్‌ను గెలిపించండి




అమీర్‌నగర్, మండిబజార్ బాలాజి,నందిని క్లాత్ మార్కెట్‌లలో ప్రచారం చేపట్టిన వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు , మే 2 : సైకో జగన్‌ను ఓడించాలని సైకిల్‌ను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. గురువారం 33 వార్డులోని ఆర్ట్స్ కాలేజీరోడ్డు, పవర్ హౌస్ రోడ్డు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా భూపేశ్‌రెడ్డి, ఎమ్మెల్యేగా వరదరాజుల రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, వీఎస్‌ముక్తియార్ ఈవీ సుధాకర్‌రెడ్డి, మార్తల లక్ష్మీరెడ్డి, జనసేన శివకళ్యాణ్, అమీర్ బాషా, మేస్త్రీ బాషా,షేక్ సత్తార్, రాము,చౌడయ్యనరసింహ, గోవిందమ్మ, అబ్దుల్ రహీమాన్ ,తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు..: చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం 11 వార్డు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నల్లబోతుల నాగరాజు, ఘంటశాల అనీల్, ఆర్‌వి సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వరదరాజులరెడ్డి గెలుపు కోసం సైకిల్ కు ఓటేయండి..: ప్రొద్దుటూరు అభివృద్ధి జరగాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి నంద్యాల వరదరాజులరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కౌన్సిలర్ వెంకట లక్ష్మీ పేర్కొన్నారు. 3 వవార్డు ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్ళి టీడీపీ సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరదరాజులరెడ్డి సోదరులు నంద్యాల భార్గవరెడ్డి, హనుమంతరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ,బంబాపురం రామాంజనేయరెడ్డి, పాత కోట వెంకటరామిరెడ్డి,సుదర్శన్‌రెడ్డి ,రిటైర్డ్ లెక్చరర్ దస్తగిరి, నరాల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరదకు ఓటేయండి..: అభివృద్ధి కావాలంటే నంద్యాల వరదరాజులరెడ్డి , భూపేశ్‌రెడ్డిలకు ఓటేయాలని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కుమారెలు అనురాధ,అరుణమ్మ,కోడలు మీనా పేర్కొన్నారు. గురువారం ఈశ్వరరెడ్డినగర్‌లోని పలువార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వరద మనుమరాళ్ళు కోమల్, శిల్ప, రమణి, చమేలి, వసంత, చీమల రాజశేఖర్‌రెడ్డి, బోగాల లక్ష్మీనారాయణమ్మ, గురులక్ష్మీ, చీమల జ్యోతి బాలయ్య నాగేశ్వరరావు, రాముడు కుమార్ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌తోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన..: ఎన్టీఆర్‌తోనే ఏపీలో సంక్షేమ పాలన మొదలైందని మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. గురువారం నడింపల్లె పాత మార్కెట్ వెదుర్ల బజార్‌లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు నాగయ్య, జీసీ పుల్లయ్య, గోపవరం శ్రీను, తులసయ్య, పాలూరు ప్రసాద్, దుగ్గిశేకర్, కృష్ణ రమణ, ఆంజనేయులు, నల్లం శంకర్ పాల్గొన్నారు.

వైసీపీ అవకాశవాద పార్టీ..: వైసీపీ అవసరం వున్నంత వరకు వాడుకుని తీరాక వొదిలేసే పార్టీఅని మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి పేర్కొన్నారు.సోములవారిపల్లె పంచాయతీలోని 7 వవార్డులో లాయర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వెంకటరెడ్డి,ఎల్లారెడ్డి, జనార్దన్, రామాంజనేయరెడ్డి, రామక్రిష్ణరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలకు అండగా వుంటాం..: ప్రొద్దుటూరులో ఐదేళ్ళ వైసీపీ పాలనలో వ్యాపార వర్గాలు భయం గుప్పిట్లో బతికారాని వారందరికి అండగా వుంటానని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి హామీ ఇచ్చారు. మండిబజార్, శివాలయం వీధులలోని వస్త్రదుకాణాలు కాంప్లెక్స్‌లలో వరదరాజులరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో మండల నాయకుడు మాడెంసుధాకర్‌రెడ్డి,కాకుమాని ఆనంద్, ధనియాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

ప్రొద్దుటూరు టౌన్, మే 2: కార్మికుల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని నందమూరి యువసేవా సమితి పట్టణాధ్యక్షుడు గోమేదికం సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం నందమూరి యువసేనా సమితి ఆధ్వర్యంలో పట్టణ శివార్లలోని భవన కార్మికులను కలిసి ఎమ్మెల్యేగా నంద్యాల వరదరాజులరెడ్డి, ఎంపీగా భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవా సమితి ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, గురప్పయాదవ్, లక్ష్మీనరసింహ, సుధాకర్‌యాదవ్, సురేష్‌కుమార్, సమర, తదితరులు పాల్గొన్నారు.



3 వవార్డు ప్రచారంలో పాల్గొన్న వరద సోదరులు, కౌన్సిలర్ వెంకటలక్ష్మి



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన లాయర్ నరసింహారెడ్డి తదితరులు

అధిక ధరలకు మద్యం విక్రయిస్తే సమాచారం ఇవ్వండి

● ఎక్సైజ్ సెబ్ సూపరింటెండెంట్ గోపాల్

కడప(క్రైం), మే 2: జిల్లాలో ఎక్కడైనా బెల్ట్‌షాపులు, అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సెబ్ సూపరింటెండెంట్ గోపాల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సీహెచ్‌వీ మహేష్‌కుమార్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మద్యంపై ఫిర్యాదులు చేసేందుకు కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా గొలుసు దుకాణాలు, అధిక ధరలకు మద్యం విక్రయించినా, దుకాణ సిబ్బంది దురుసుగా ప్రవర్తించినా తక్షణమే కంట్రోల్ రూం 08562-244179కు ఫోన్‌చేసి సమాచారం అందించాలని కోరారు.

బీఈడీ, ఎంఈడీ ఫలితాలు విడుదల

కడప(ఎడ్యుకేషన్), మే 2: వైవీయూ బీఈడీ, ఎంఈడీ మూడో సెమిస్టరు పరీక్ష ఫలితాలను వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసరు చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ప్రొఫెసరు వైపీ వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎస్.ఈశ్వరరెడ్డి గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన బీఈడీ మూడో సెమిస్టరు పరీక్షలకు 2322 మంది విద్యార్థులు హాజరు కాగా 1964 మంది (84,58శాతం) మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఎంఈడీ మూడో సెమిస్టరు పరీక్షలకు 64 మంది హాజరు కాగా 55 మంది (85.94 శాతం) ఉత్తీర్ణత సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గంగయ్య, టీడీసీ డీన్ పాల్గొన్నారు.

కడప మీదుగా ప్రత్యేక రైలు

కడప(ఎడ్యుకేషన్), మే 2: సికింద్రాబాద్-తిరుపతి మధ్య కడప మీదుగా ప్రత్యేక రైలును ఈ నెల 11న నడపనున్నట్లు కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టరు జనార్ధన్ తెలిపారు. సికింద్రాబాదులో ఈ నెల 11న రాత్రి 10.05 గంటలకు రైలు బయల్దేరి కాచిగూడ, జడ్చర్ల, మహబూబ్‌నగర్, మంత్రాలయం, గుంతకల్లు, తాడిపత్రి మీదుగా ఎర్రగుంట్లకు ఈ నెల 12న 6.10కు, కడపకు 6.45 గంటలకు, రాజంపేటకు 7.45కు చేరుకుని అక్కడ నుంచి తిరుపతికి ఉదయం 9.30 గంటలకు చేరుకోనుందన్నారు. ఈ రైలు తిరుగు ప్రయాణంలో ఈ నెల 13న రాత్రి 7.50కి తిరుపతిలో బయల్దేరి రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, గుంటూరు, సత్తెనపల్లి, మిరియాలగూడ, నల్గొండ, పగడిపల్లె మీదుగా సికింద్రాబాద్ చేరుకోనుందన్నారు.

డిగ్రీ పరీక్షలు ఆకస్మిక తనిఖీ



డిగ్రీ పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేస్తున్న వీసీ

కడప(ఎడ్యుకేషన్), మే 2: వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలల్లో జరుగుతున్న డిగ్రీ సెమిస్టరు పరీక్షలను వీసీ ప్రొఫెసరు చింతా సుధాకర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసరు ఈశ్వర్‌రెడ్డితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్‌టికెట్లు పరిశీలించారు. ప్రతి కేంద్రంలో విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసకునేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అబ్జర్వర్లు, హైపవర్ కమిటీ సభ్యులు తనిఖీలు చేశారు.

6న పురుషుల క్రికెట్ సెలక్షన్స్

కడప(స్పోర్ట్స్), మే 2: నగర రిమ్స్ సమీప వైఎస్ రాజారెడ్డి క్రికెట్ స్టేడియంలో ఈ నెల 6న సోమవారం ఉదయం 7 గంటలకు సీనియర్స్ అండర్-23, అండర్ 19, పురుషుల క్రికెట్ ఎంపికలు (సెలక్షన్స్) జరుగనున్నట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ డిస్ట్రిక్ట్ కార్యదర్శి అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకొని ఎంపికలకు హాజరుకావాలని కోరారు. కాగా ఎంపికలకు వచ్చే క్రీడాకారులు తమతో పాటుగా ఆధార్‌కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, స్టడీ సర్టిఫికెట్, టెన్త్‌క్లాస్ మార్క్‌లిస్టు, పాన్ కార్డ్ ఒరిజినల్‌తో పాటుగా ఒక సెట్టు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు.

వడదెబ్బతో వ్యక్తి మృతి




మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు

దువ్వూరు(మైదుకూరు), మే 2: ప్రొద్దుటూరులోని ఓ ఆయిల్ మిల్లులో కూలి పనులు చేస్తూ వడదెబ్బతో అక్కడే కుప్పకూలి మృతి చెందిన సంఘటన దువ్వూరు మండలంలోని నేలటూరులో చోటు చేసుకుంది. మైల ఎసన్న (53) నిత్యం ఆయిల్ మిల్లులో కూలి పనులకు వెళ్తుండేవాడు. గురువారం మధ్యాహ్నం పనులు చేస్తూ ఉక్కపోతకు గురై కుప్పకూలిపోయి అక్కడే మృతి చెందాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

తనిఖీలు మరిచారు

● ఇష్టారాజ్యంగా ప్రైవేట్ ఆసుపత్రులు
● ప్రదర్శించని ఫీజుల వివరాలు
● రెన్యువల్స్ ఉండవు, అర్హత ఉద్యోగులుండరు
● పట్టించుకోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



పులివెందుల, మే 2: వైద్యో నారాయణో హరిః.. ప్రాణాపాయం నుంచి కాపాడేవాడు కాబట్టి వైద్యుడిని దేవుడితో సమానం అంటారు. ఇది ఒకప్పటి మాట. ప్రస్తుతం వైద్యో వ్యాపారో హరిః అంటే సరిగ్గా ఉంటుందని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇది నిజమే అని.. పులివెందుల ఇందుకు తక్కువేం కాదని నిరూపిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో ఓపీ ఫీజు ఎంత, ఏ పరీక్షకు ఎంత ఫీజు, ఆపరేషన్లకు ఎంత డబ్బు తదితర వివరాలతో బోర్డులు ఏర్పాటు చేయాలి. ఆసుపత్రులలో ప్రధాన సమస్యలపై వైద్య, ఆరోగ్యశాఖ దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆసుపత్రులలో తగిన సిబ్బంది అంటే ఎక్స్‌రే, స్కాన్, ల్యాబ్ టెక్నీషియన్లతో పాటు ఫార్మసిస్టు, నర్సింగ్ సిబ్బంది లేకపోయినా ప్రైవేట్ ఆసుపత్రులు నిర్వహించేందుకు అనుమతులు పొందుతున్నారనే విమర్శలు లేకపోలేదు. రెండు గంటలకు ఒకసారి క్లీన్ చేసే స్వీపర్లు, ఆకర్షణీయమైన మంచాలు, ఫ్యాన్లు, కర్టన్లు, కుర్చీలు లాంటి క్లాస్ సౌకర్యాలు చూపిస్తూ ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఎక్స్‌రే, స్కానింగ్ లాంటి పరికరాలు ఏర్పాటు చేసి రిజిస్టర్ చేసుకోవాలి. అలాంటివేమీ ఉండవనే ఆరోపణలు ఉన్నాయి. బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఏఎన్ఎం, ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్ లాంటి సిబ్బంది సర్టిఫైడ్ వారై ఉండాలి. కానీ కొన్ని నర్సింగ్ కళాశాలల్లో చదివే విద్యార్థులను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిసింది. అంతేకాకుండా చదువుతో పనిలేకుండా ఇష్టమొచ్చినట్లు నియమించుకొంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అంటే అర్హత కలిగిన వారు ఒకరుంటే, అనర్హులు తొమ్మిది మందిని ఏర్పాటు చేసుకుంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా కొన్ని ఆసుపత్రులలో బిల్లులు అడిగితే పేపర్‌పై రాసిస్తున్నారని చికిత్స పొందిన వారు అంటున్నారు.

ఇటీవల చక్రాయపేటకు చెందిన ఓ వ్యక్తి నెలలు నిండిన తన భార్యను తీసుకొని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వచ్చారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేస్తాం.. ఒక్క రూపాయి కూడా కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. చెప్పిన తేదీకి ఆసుపత్రికి తీసుకురాగా మందుల కోసం రూ.4వేలు చెల్లించాలని సిబ్బంది ఆ వ్యక్తికి తెలిపారు. వెంటనే అతను ఆరోగ్యశ్రీ కింద ఉచితం కదా.. డబ్బులు ఎందుకు కట్టాలని ప్రశ్నించాడు. దీనికి చిర్రెత్తిన ఆ డాక్టర్ నాకు పని ఉంది అని వెళ్లిపోయారు. దాదాపు రెండు మూడు గంటలు అవుతున్నా రాకపోవడంతో ఫోన్ చేశారు. డబ్బులు చెల్లిస్తే ఆపరేషన్ చేస్తా లేకుంటే చేయనని ఫోన్ కట్ చేసినట్లు తెలిపారు. వెంటనే బాధితులు ఈ విషయాన్ని స్థానిక విలేకరుల దృష్టికి తీసుకెళ్లగా వారు ఆరోగ్యశ్రీ సిబ్బందితో మాట్లాడారు. డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు. వెంటనే ఆసుపత్రి వైద్యురాలికి ఫోన్ చేయగా.. నేను ఔట్ ఆఫ్ టౌన్ అని ఫోన్ పెట్టేశారు. బాధితులు చేసేది లేక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ గైనకాలజిస్టు అందుబాటులో లేకపోవడంతో మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి సంఘటనలు పులివెందులలో అనేకం జరుగుతుంటాయని ప్రభుత్వ ఆసుపత్రిలోని కొందరు సిబ్బందే బహిరంగంగా చెబుతున్నారు.

తనిఖీలు ఉండవు

ప్రైవేటు ఆసుపత్రులపై తనిఖీలు జరగకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ డబ్బులు దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లా వైద్యశాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ప్రైవేటు ఆసుపత్రుల దందాలు మరింత ఎక్కువగా కొనసాగుతున్నాయని చెప్పవచ్చు. అసలు ప్రైవేటు ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్లు ఉన్నాయా, ఉంటే రెన్యువల్స్ చేసుకుంటున్నారా అనేవి ఎవరు పట్టించుకోరని తెలిసింది. జిల్లా స్థాయిలో మేనేజ్ చేసే అధికారులు ఇక్కడి వైద్యశాఖలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం ఫలానా చోట అందుతుంది అక్కడకు వెళ్లండని కొందరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే సిబ్బంది చెబుతున్నారని రోగులు అంటున్నారు.

ఏ రోగానికి ఏ డాక్టర్ వైద్యం చేస్తాడో..?

పులివెందులలో ఏ రోగానికి ఏ డాక్టర్ వైద్యం చేస్తాడో తెలియని పరిస్థితి ప్రజల్లో నెలకొని ఉంది. ఏ రోగం వచ్చినా.. ఏ డాక్టర్ వద్దకెళ్లినా వైద్యం అందిస్తారని అంటున్నారు. కాగా ప్రైవేటు ఆసుపత్రుల డాక్టర్లు కలిసి ఓ అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవాలని పలు మార్లు సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో ఎవరి చదువుకు తగ్గట్లు వారు వైద్యం అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. అంటే చిన్న పిల్లల వైద్యుడు చిన్నపిల్లలకు మాత్రమే వైద్యం అందించేలా సమావేశంలో మాట్లాడుకున్నట్లు సమాచారం. అయితే ఇది కొందరికి నచ్చకపోవడంతో అసోసియేషన్ ఏర్పాటుకు ఎవరూ సుముఖంగా లేరని ఓ డాక్టర్ తెలిపారు.

మేమే చేయాల్సిన అవసరం లేదు

- నాగరాజు, డీఎంఅండ్‌హెచ్‌ఓ

ప్రైవేటు ఆసుపత్రుల రెన్యువల్స్, రిజిస్ట్రేషన్లకు సంబంధించి తనిఖీలు మేమే చేయాల్సిన అవసరం లేదు. డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు ఉంటారు. వారే తనిఖీలు చేస్తారు.

ఎనిమిది మందిపై కిడ్నాప్ కేసు నమోదు

చాపాడు, మే 2: ప్రొద్దుటూరు పట్టణం, మండలంలోని ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన ఎనిమిది మందిపై కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ గ్రామానికి చెందిన వైసీపీ వర్గీయుడైన వేపరాల మహబూబ్‌బాష (బొలెరోబాష) టీడీపీ వర్గీయులు ఈనెల 2న గురువారం మధ్యాహ్నం ప్రొద్దుటూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బొలెరో బాషను కిడ్నాప్ చేసినట్లు తెలిపారు. కిడ్నాప్ చేసినవారిలో చింపతి జాకీర్, లాల్ బాష, ఫక్రుద్దీన్, నాగదస్తగిరిరెడ్డి, నాసల్, హబీబుల్లా, జాకీర్ ఉన్నట్లు చెప్పారు. మైదుకూరు నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ కూడా కిడ్నాప్‌చేసినవారిలో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. వీరంతా బొలెరో బాషను బలవంతంగా కారులో ఎక్కించుకుని దువ్వూరు మండలం నారాయణపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్ వద్దకు తీసుకునిపోయినట్లు ఆయన తెలిపారు. అక్కడ అతనికి టీడీపీ కండువా కప్పినట్లు తెలిపారు. తిరిగి బొలెరోబాషను మళ్లీ కారులో తీసుకుని వచ్చి ప్రొద్దుటూరులోని సుధాకర్‌యాదవ్ ఇంటిలో కొంతసేపు ఉంచి అక్కడి నుంచి ఖాదర్‌పల్లె గ్రామానికి తీసుకొచ్చి వదిలివెళ్లినట్లు ఆయన తెలిపారు.

సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలి



బద్వేలులో సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న ఎస్పీ

బద్వేలు, మే 2: జరగబోయే సార్వత్రిక ఎన్నికలలు స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్టంగా విధులు నిర్వహించాలని, అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సిద్దార్థకౌశల్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పోలీసు సిబ్బంది అధికారులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు ఓటర్లు మద్యం, డబ్బులతో ప్రలోభ పెట్టే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కలిగి సమస్యలపై ముందస్తు సమాచారం సేకరించాలని సూచించారు. అలాగే ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా శాంతియుత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి డీటీసీ డీఎస్పీ రవికుమార్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ బి.రాజా ప్రభాకర్, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా నిర్వర్తించాలి

ఒంటిమిట్ట, మే 2: సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలోని నిర్వహించాలని ఎస్పీ సిద్దార్థకౌశల్ అన్నారు. సార్వత్రిక ఎన్నికలకు పోలీసు అధికారులు, సిబ్బంది ఎలాంటి ఘటనలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో కడప అసెంబ్లీ, రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలు పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో కార్యాచరణ ప్రణాళికపై ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కఠినమైన, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డ వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ట్రబుల్ మాంగర్లు, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. గ్రామాల ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకొని సమస్యల గురించి ముందస్తు సమాచారం సేకరిస్తుండాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప డీఎస్పీ, ఎండీ షరీఫ్, సీఐలు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గోటూరు చెరువులో బాలిక మృతదేహం

వల్లూరు, మే 2: మండల పరిధిలోని గోటూరు చెరువులో బాలిక మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. వారి వివరాల మేరకు.. గోటూరు చెరువులో 6 నుంచి 7 సంవత్సరాల మధ్య వయసు గల బాలిక మృతదేహం ఉన్నట్లు పశువుల కాపర్లు తెలిపారన్నారు. తాము సంఘటన స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి రిమ్స్‌కు తరలించామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైసీపీకి లబ్ధి చేకూరేలా ఆ నలుగురు ఐఏఎస్ అధికారులు

● ముసలివారికి ఇంటి వద్దే పింఛను అందేలా చూడాలి
● మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి

ఖాజీపేట, మే 2: రాష్ట్రంలో ఆ నలుగురు ఐఏఎస్ అధికారులు ఉన్నంత వరకు జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధి చేకూరేలా చేస్తూ ఉంటారని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రారెడ్డి అన్నారు. గురువారం ఆయన ఖాజీపేటలోని స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు బుద్ధిలేదన్నారు. ముసలివారు ఎలా బ్యాంకులకు వెళ్లి డబ్బులు తెచ్చుకుంటారని అందులో వేశారని ప్రశ్నించారు. బ్యాంకుల్లో ముసలివారిని చిన్నచూపు చూస్తున్నారన్నారు. సచివాలయాల్లో సిబ్బంది గోళ్లు గిల్లుకుంటూ ఉన్నారని, వారికి పనిచెప్పకుండా ముసలివారిని చిత్రహింసలకు గురిచేసి వైసీపీ ప్రభుత్వానికి మంచిపేరు తీసుకువాలని ఆ అధికారులు చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో సచివాలయాలు ఉన్నాయని, పింఛన్ అక్కడ ఇచ్చినా దగ్గరగా ఉండేదని, ఇలా చేయడం వలన ముసలివారు వడదెబ్బకు గురికాక తప్పదన్నారు. ముసలివారి పట్ల ప్రేమానురాగాలు చూపకుండా జగన్ మెప్పు పొందేందుకు పనిచేస్తున్న ఐఏఎస్ అధికారులు జవహర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, శశిభూషణ్‌ను వెంటనే ఎలక్షన్ కమిషన్ సస్పెండ్ చేయాలన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం వస్తుందని, అవినీతికి పాల్పడే అధికారులను జైలుకు పంపడం తథ్యమన్నారు. వైసీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి హంతకుడని అతనికి ఓటు వేయకుండా వైఎస్ షర్మిలకు వేస్తే ప్రత్యేక హోదా కోసమైనా పోరాడుతుందన్నారు. తాను మైదుకూరు అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తానన్నారు.

బైకు అదుపుతప్పి కిందపడ్డ చిన్నారులు

● ఇరువురికి తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడిన హరినందన్‌రెడ్డి, వర్షిత

పులివెందుల రూరల్, మే 2: పట్టణంలోని రంగనాథ స్వామి ఆలయం రింగురోడ్డు నందు జరిగిన ప్రమాదంలో ఇరువురు చిన్నారులకు తీవ్రగాయాలైన ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం సాయంత్రం 14 ఏళ్ల కలిగిన హరినందన్‌రెడ్డి, నాలుగేళ్ల వర్షిత, మరో బాలుడు కలిసి స్కూటీపై ఇంటి నుంచి రంగనాథస్వామి ఆలయం వైపు వెళ్తున్నారు. ఆ సమయంలో స్పీడ్ బ్రేకర్ వద్దకు రాగానే బైకు అదుపుతప్పి పక్కనే ఉన్న కరెంటు పోల్‌కు ఢీకొట్టారు. వెంటనే స్థానికులు అంబులెన్స్‌కు ఫోన్ చేసి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. హరినందన్‌రెడ్డికి, వర్షితకు తీవ్రగాయాలు కాగా మరో బాలుడికి స్వల్పగాయాలైనట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగి ఆసుపత్రికి తరలించినప్పటికి సంబంధించిన వారు ఎవరో తెలియకపోవడంతో బైకు నెంబర్ సాయంతో వివరాలు సేకరించి తల్లిదండ్రులకు విషయం తెలియజేశారు. ఏరియా ఆసుపత్రికి చేరుకున్న తల్లిదండ్రులు వైద్యుల సూచనతో హరినందన్‌రెడ్డిని, వర్షితను కడపకు తరలించారు. ఈ ప్రమాదంలో హరినందన్‌రెడ్డికి ముక్కు, చెవిలో నుంచి రక్తం వచ్చినట్లు ప్రమాదాన్ని చూసిన పలువురు చెప్పారు. హరినందన్‌రెడ్డి తండ్రి మహేశ్వర్‌రెడ్డి పులివెందుల మండలంలోని నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్లో సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. పోలీసులు ప్రమాద వివరాలను సేకరించారు.

వలంటీర్లతో ఓటరు స్లిప్పుల పంపిణీ తగదు

● బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలని ఆర్‌వోకు వినతి



తహసీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న సురేష్‌నాయుడు, ముక్తియార్‌లు

ప్రొద్దుటూరు, మే 2: వలంటీర్ల సహాయంతో బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని, వీరిపై ఎన్నికల నిఘా అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు సురేష్‌నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ వీఎస్ ముక్తియార్‌లు ఆరోపించారు. ఆ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలంటీర్లు అందరూ రాజీనామా చేసి వైసీపీ ప్రచారంలో పాల్గొంటుంటే వారితో బీఎల్‌వోలు ఓటరు స్లిప్పులు పంపిణీ చేయడం దారుణమన్నారు. మున్సిపాలిటీలోని 34, 37 వార్డులలోని దొరసానిపల్లె గ్రామంలో ఓటరు స్లిప్పులను వలంటీర్లు పంపిణీ చేశారని, ఇందుకు బాధ్యులైన బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, 24వ వార్డు నాయకుడు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

● ఆచూకీ కనుగొని స్టేషన్‌కు తీసుకొచ్చిన పోలీసులు

చిన్నమండెం, మే 2: మండలంలోని బోనమల గ్రామ పంచాయతీలో నలుగురు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైనట్లు ఎస్‌ఐ రమేశ్‌బాబు తెలిపారు. ఆయన వివరాల ప్రకారం... బోనమల హరిజనవాడ నివాసి అయిన శెట్టిపల్లె వరదరాజు భార్య అఖిల అలియాస్ (వాణి) తన భర్తతో ఏప్రిల్ 30న ఘర్షణ పడి మే 1న ఉదయం 6- 9 గంటల సమయంలో తన నలుగురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. వీరిలో ముగ్గురు మండలంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటుండగా, చిన్న కుమారుడు ఇంటివద్దే ఉంటున్నాడు. కాగా భార్య, భర్తల మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో పిల్లలను వెంటపెట్టుకొని తల్లి కనిపించకుండా వెళ్లిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారించి గురు వారం సాయంత్రం వారి ఆచూకీ కనుగొని స్టేషన్‌కు తీసుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు.

బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా సోమశేఖర్

తంబళ్లపల్లె, మే 2: టీడీపీ రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శిగా కోసువారిపల్లె పంచాయతీ ఆనిగానిపల్లెకు చెందిన పి.సోమశేఖర్ నియమితులయ్యారు. పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్మోహనరాజు ఆదేశాలతో పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీచేయగా గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి చేతుల మీదుగా సోమశేఖర్ నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సోముశేఖర్ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో రాజంపేట పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి కృషిచేస్తానన్నారు. తనకీ అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.